సమర్పణ



# జీవిత విన్యాసం!

## యేసుతో సాహసం చేయుట

## ఉపాధ్యాయుల చేతి పుస్తకం

# జీవిత విన్యాసం!

ప్రతి రోజు మన దైనందిన జీవితాలలో మనం లేచి, అడుగులు వేసే చిన్న పెద్ద మార్గాలలో తెలియని దిశవైపు వెళ్తూ ఉంటాం. విన్యాసములోని 3 చక్రాలవలె మనకుండే భయాలను మనకి మిరుమిట్లుగొలుపిస్తాయి, మనల్ని నిస్సహాయత స్థితిలో ఉండిపోయే విధంగా బెదిరిస్తాయి మరియు మన కలల్ని వదిలివేసుకొనేటట్లు చేస్తాయి.

అయితే విన్యాసం అని పిలువబడే ఈ జీవితములోనికి మనం అడుగుపెట్టడానికి ఇష్టపడి, కొన్ని సాహసాలు చేయడానికి ఇష్టపడినట్లయితే, దేవుడు మన కొరకు అద్భుతమైన ప్రణాళికను కలిగియున్నాడు.

యేసు క్రీస్తు సిలువలో మరణించుట ద్వారా సాహసాలన్ని చేసేందుకు అంతిమ మాదిరిని చూపించాడు.

మీ భయాలు మిమ్మల్ని ఆపడానికి అవకాశమిస్తారా? లేక విన్యాసం అని పిలువబడే ఈ జీవితములోనికి నాతోపాటు మీరు కూడా ధైర్యంగా అడుగు పెడుతారా?

“భయపడకుము నేను నీ దేవుడనై యున్నాను దిగులుపడకుము నేను నిన్ను బలపరతును నీకు సహాయము చేయువాడను నేనే నీతియను నా దక్షిణహస్తముతో నిన్ను ఆదుకొం దును.” యెషయా.41:10.

క్రిస్టినా క్రాస్
వై స్టాఫ్ ఎల్ ఎస్ సి




Equip & Grow
పిల్లలే ప్రముఖులు



# సాధారణ అవలోకనం

స్మృతి చిహ్నాలు

విన్యాసాలు


## అంశం 1

**సంతోషంగా ఉండు!**

**మట్టల ఆదివారం, లూకా.19:28-44**

**భయం : తగినంత లేదనే భయం**




## అంశం 2

**కేవలం దీనిని  చేయండి!**

**పేతురు యేసును 3 సార్లు నిరాకరించాడు, లూకా.22:34, 54-62**

**భయం : తప్పులు లేక పొరపాట్ల భయం.**





## అంశం 3


**నీవు నీవుగా ఉండు!**

**పిలాతు ముందు యేసు దేవుడని తెలియజెప్పిన విధానం,**

**లూకా.23:1-4, 13-16**

**భయం : యథార్థంగా ఉండే భయం లేక హాని కలుగుతుందనే భయం**




## అంశం 4

**కేవలం నమ్ము!**

**సిలువలో యేసు మరణం, లూకా.23:26-49**

**భయం : రోగం లేక బాధలు అనే భయం.**





## అంశం 5


**కేవలం ప్రేమించు!**

**యేసు చనిపోయినవాడిని తిరిగి బ్రతికించుట!,**

**లూకా.24:1-12, 36-42**

**భయం : ఒంటరితనం మరియు తిరస్కరిస్తారనే భయం.**





కేవలం దీనిని చేయండి / చిన్ని ప్రదర్శకులు


కంఠత వాక్యం

వినోద ఆటలు



**కంఠత వాక్యం :**


**సామెత 15:13 " ఆనందంగా ఉండే హృదయం వదనాన్ని వికసించేలా చేస్తుంది. మనోవేదన ఆత్మను కృంగదీస్తుంది."**






**కంఠత వాక్యం :**


**సామెత 30:5 " దేవుని మాటలన్నీ పవిత్రమైనవే. ఆయన్ని ఆశ్రయించే వారికి ఆయన డాలు."**






**కంఠత వాక్యం :**


**యెషయా 43:4 " నువ్వు నాకు ప్రియుడివి, ప్రశస్తమైనవాడివి. నేను నిన్ను ప్రేమిస్తున్నాను. కాబట్టి నీకు ప్రతిగా జాతులను, నీ ప్రాణానికి బదులుగా జనాలను అప్పగిస్తున్నాను."**






**కంఠత వాక్యం :**


**కీర్తనలు.118:8 " మనుషులను నమ్ముకోవడం కంటే యెహోవాను ఆశ్రయించడం మేలు."**





**కంఠత వాక్యం :**

**యోహాను15:13 " స్నేహితుల కోసం తన ప్రాణం పెట్టిన వాడి ప్రేమకన్నా గొప్ప ప్రేమ లేదు."**



# ఈ చేతి పుస్తకమును ఎలా ఉపయోగించాలి

## నిర్దేశకులు

ఒక నిర్దేశకురాలిగా మీరు చేయలసిందల్ల "జీవితం యొక్క విన్యాసం" అనే ప్రదర్శనను నడిపించడమే. ముందుగా నిర్ణయించబడిన కార్యక్రమాలు, సహాయకుల సహకారము మరియు సాధనలాతో ముందుకు వెళ్తున్నప్పుడు, కార్యక్రమములో ఇతర చర్యలను చేయుటకు మీకు సమయము ఉండదు. కార్యక్రమములోని పలు విధములైన బాధ్యతలను మీ సంఘ సభ్యులకు అప్పగించుటకు మీకు తగిన సహాయకులను ఎన్నుకోండి. ఇలా చేయడం ద్వారా కార్యక్రమమును గూర్చిన ఉత్సాహం మరింత ఎక్కువగా పెరుగుతుంది, పిల్లలకు పరిచర్య చేయుటలో పాల్గొనుటకు మీ సంఘ సభ్యులులకు సహాయం చేయండి.

## నియామకం

మీ సంఘమునుండి సాధ్యమైనంత మందిని నియమించుకొనండి. "జీవితపు విన్యాసం" అనే ఈ కార్యక్రమములో ఏదో ఒక సామాన్య సహాయము చేయమని అడగవద్దు, నేరుగా ప్రతియొక్కరితో మాట్లాడండి మరియు విశేషమైన పనికొరకు సహాయము చేయమని అడగండి. మీ సంఘములో బహుశః ఉపదేశించడానికి భయపడేవారు ఉండవచ్చు, అలాంటివారు పిల్లలు హస్తకళలు చేసే పనిలో ఉపయోగపడుతారు.

ఇక్కడ కొన్ని పాత్రలు కలవు (10+ మంది) :

- కార్యక్రమాలకు పెద్ద – నిర్దేశకులుగా ఉండేవారే ఉండవచ్చు.
- "వేదిక వెనుక" నాటిక విభాగము కొరకు 2 లేక 3 నటులు.
- "ఆనంద క్షణాలు" అనే విభాగములో పిల్లలకు నటనతో పాటలు నేర్పించే సంగీత నాయకుడు.
- పిల్లలందరితో కలిసి "ప్రదర్శన ప్రారంభమవ్వని" అనే ముఖ పాఠం కొరకు ఉపాధ్యాయుడు/ ఉపాధ్యాయురాలు (ఇక్కడ నిర్దేశకులు కూడా ఉండవచ్చును)
- విద్యార్థి పుస్తకాల కొరకు తరగతి శిబిరానికి తగిన ఉపాధ్యాయులు.
- పెద్ద విద్యార్థులతో చర్చించుటకొరకు ఉపాధ్యాయులు.
- "స్మృతి చిహ్నాలు" అనే హస్తకళలకు ఒక నాయకుడు

• “విన్యాసాలకు”, “చిన్ని ప్రదర్శనకులు”, “కేవలం దానిని చేయండి” అనే ఆటలకు సంబంధించిన నాయకుడు, చిన్న విద్యార్థులతో పని చేసేటప్పుడు ఒకరికంటే ఎక్కువమంది సహాయకులను తీసుకోండి, ఈ ఆటలు ఆడేటప్పుడు పాటలు వేసుకోండి, ప్రతి శిబిరం వద్ద సహాయకులను ఉంచుకోండి లేక సంగీతమును పెట్టుకోండి, మరియు మీకు అనుకూలంగా ఉండేటట్లు చూసుకోండి.

## తర్ఫీదు

ఈ కార్యక్రమములో పాల్గొనేవారందరికొరకు ఈ విభాగము చాలా ప్రాముఖ్యమైనది, సమయానికి ప్రాధాన్యత ఇవ్వడం గుర్తుంచుకొనండి, ఎందుకంటే సంపూర్ణ కాల సిబ్బంది మరియు స్వచ్ఛందపరులు ఎక్కువ పనిబాటల్లో నిమగ్నమైయుంటారు, మీ ప్రణాళిక ఎక్కువ సులభతరంగా ఉండి, ఎక్కువ ప్రభావం చూపే విధంగా చూసుకోండి. “జీవితపు విన్యాసం” అనే ఆన్ లైన్ తర్ఫీదు కొరకు హాజరు కావడానికి తేదిని నిర్ణయించండి, వనరులను మరియు హోం వర్కులను అందించండి. మీకు సహాయకరంగా ఉండుటకు ప్రణాళిక పట్టికలో వ్రాసుకోవడం మరిచిపోవద్దు మరియు బైబిలుపరమైన జ్ఞానములో తర్ఫీదునిచ్చుటకు వారిని ప్రేరేపించండి, ఇటువంటి అందమైన పరిచర్యలో వారిని పరిపూర్ణులుగా చేసుకొనేలా సహాయము చేయుటకు అనుభవాలను మరియు నైపుణ్యతలను బోధించండి.

## ఆహ్వానాలు మరియు నమోదు

ఈస్టర్ రోజున నిర్వహించే కార్యక్రమము  సువార్త ప్రకటించడానికి ఒక గొప్ప అవకాశం. ఈస్టర్ రోజుల నిర్వహించిన మీ కార్యక్రమము ద్వారానే వారు యేసును అనుసరిస్తున్నారని చెప్పే వ్యక్తులను మీరు కలుసుకుంటే ఎలా ఉంటుందో ఒకసారి ఊహించుకొనండి! సంఘములోని పిల్లలకు మాత్రమె మీ కార్యక్రమాన్ని పరిమితం చేయకండి. బహుమానాలుగా కొన్ని వస్తువులను తయారు చేయండి మరియు వారి తోటి విద్యార్థులను ఆహ్వానించమని  పిల్లలకు చెప్పండి మరియు ఈస్టర్ కార్యక్రమానికి వచ్చిన పిల్లలకు బహుమానాలను ఇవ్వండి. మీ కార్యక్రమములోనికి ప్రవేశించుటకు ఏదైనా చిన్న ఫీజు పెట్టినట్లయితే, పిల్లల స్నేహితుల కొరకు విద్యార్థి వేతనాన్ని అందించమని చెప్పుటకు పిల్లల తల్లిదండ్రులను ఆహ్వానించండి, తద్వారా వారు కూడా  యేసును కలుసుకుంటారు. “జీవితపు విన్యాసం” అనే  ఈస్టర్ కార్యక్రమానికి ఎంతమంది పిల్లలు వస్తున్నారని లెక్క పెట్టుకొనుటకు ఒక దాఖలు పుస్తకమును సిద్ధము చేసుకొనండి. తద్వారా వారికి కావలసిన సాధనములను (పాఠ్య పుస్తకములను) సిద్ధము చేసుకొనవచ్చును.

## కాలానుక్రమము

5 రోజుల కాలానుక్రమము ఒకే విధంగా ఉంటుంది, పిల్లల చర్యలు మాత్రమే మారుతూ ఉంటాయి. అవసరమైతే ఇక్కడ ఇవ్వబడిన కాలానుక్రమ పట్టికను మీకు అనుకూలంగా మార్చుకొనండి. విద్యార్థులందరూ చేరిన తరువాత రోజును ప్రారంభించండి.

• ప్రార్థన

• ఆనందపు క్షణాలు / ఆరంభ విరామ సమయం

• వేదిక వెనుక (నాటిక)

• ప్రదర్శన ప్రారంభం (అంశాన్ని పరిచయం చేయడం)

• "వేదిక వెనుక : (నాటిక) మరియు "ప్రదర్శన ప్రారంభం" (ముఖ్య పాఠముకు) మధ్యన కొన్ని నవ్వులు పూయించే పనులను చేయండి అని మేము తెలియజేస్తున్నాం. తద్వారా పిల్లలు ముందుకు కదలడానికి ఒక మంచి అవకాశం ఉంటుంది. ఆ తరువాత పిల్లలను గుంపులు గుంపులుగా విభజించండి.

• స్మృతుల జ్ఞాపకాలు లేక హస్తకళలు.

• విద్యార్థుల పుస్తకాలతో తరగతి

ఆ తరువాత పిల్లలందరూ కలిసి ఆటపాటలలో పాల్గొనవచ్చును :

• మీకు మీరే దీనిని చేయండి / చిన్న ప్రదర్శకులు

• పాటలు (అవకాశముంటే)

• విన్యాసాలు (ఆటలు)

నేర్చుకున్న పాఠాన్ని ఒకసారి నెమరు వేసుకొని, ప్రార్థనతో రోజును ముగించుకొనండి.

## శిబిరాలు (స్టేషన్లు)

"జీవితపు విన్యాసం" అనే కార్యక్రమమును నిర్వహించుటకు "శిబిరాల చుట్టూ తిరగడం" అనేది ఒక విధానం. తద్వారా మీకు అంటు, పెన్సిళ్ళులాంటి ఎక్కువ సాధనాలు మీకు అవసరం ఉండదు. అంతేగాకుండా, ఒకే సమయములో పిల్లలందరూ హస్తకళలు

చేయవలసిన అవసరత ఉండదు. విద్యార్థులను 3 కంటే ఎక్కువ గుంపులుగా విభజించండి మరియు వారు చేసే చర్యలు ఒకరి తరువాత ఒకరు చేయాలని చెప్పండి. ఉదాహరణకొరకు, "వేదిక వెనుక" అనే శిబిరం వద్ద మధ్య తరగతి పిల్లలు కార్యకలాపాలు

జరిగిస్తుండగా ఆధునిక మరియు కఠిన తరగతులలో ఉండే విద్యార్థులు విద్యార్థుల పుస్తకాల శిబిరాన్ని ఉపయోగించుకుంటారు మరియు సులభ తరగతివారు "స్మృతుల హస్తకళలను" ఉపయోగించుకుంటారు. ప్రతి శిబిరములో కేవలం 15 – 20 నిమిషాలు మాత్రమె ఉండేవిధంగా తయారు చేయడం జరిగింది. నిర్దేశకులు లేక వేరెవ్వరైనా శిబిరమునుండి మరొక శిబిరానికి వెళ్ళే సమయాలను గమనిస్తూ ఉండాలి, సమయం అయిపోయిన తరువాత అందరికి అర్థమయ్యే విధంగా చెప్పుకోవాలి. ఒక శిబిరమునుండి మరొక శిబిరానికి వెళ్ళడానికి ఒక సైగలాగ కార్యక్రమములో ఇవ్వబడిన పాటలను వేసి చెప్పవచ్చు. ఒకవేళ ఒకే స్థలములోనే ఎక్కువ స్థలం ఉందంటే, అక్కడే ఇంకొక శిబిరపు చర్యలను చేసుకొనండి. చెప్పినట్లుగా శిబిరమునుండి మరొక శిబిరానికి వెళ్లేందుకు పిల్లలను అనుమతించండి. ఇలా చేయడం ద్వారా పిల్లలు కూర్చొని, లేచి, ముందుకు వెళ్ళడం జరుగుతుంది. కావలసినంత స్థలం లేకపోతే, ఒకే స్థలములోనే పిల్లలను ఉంచండి, అయితే వారు చేసే కార్యకలాపాలను మారుస్తూ ఉండండి. వారు

ఆయా కార్యకలాపాలలో నిమగ్నమైయున్నప్పుడు వారు కదలడానికి లేచి, వారు కూర్చున్న స్థలాలను మార్చుకునేందుకు అవకాశం ఇవ్వండి.

## ప్రదర్శన ప్రారంభం (తరగతి)

ఈ విభాగములో విద్యార్థుల జీవితం కొరకు ఒక మంచి సందేశముతో ముఖ్య పాఠం చెప్పడం జరుగుతుంది.

## విద్యార్థి పుస్తకం

పజిల్స్ (వినోదపు ఆటలు)

ఈ శిబిరములో విద్యార్థి పుస్తకములో ఇవ్వబడిన పజిళ్ళ (వినోదపు ఆటలు) ద్వారా ఎంతో వినోదాన్ని పొందుకుంటారు. మా పుస్తకాలను ఈ క్రింద చెప్పబడిన వయస్సులవారిగా తయారు చేశాం.

ప్రాథమిక – 4-6 సంవత్సరాలు

మధ్యమ – 7-9 సంవత్సరాలు

ఉన్నత – 10-12 సంవత్సరాలు

ఆధునిక – 13+ సంవత్సరాలు

## చర్చించే ప్రశ్నలు

పిల్లలు పెద్దవాళ్లగుచున్నప్పుడు, వారు జీవితములో కఠిన పరిస్థితులను ఎదుర్కొనుటకు ప్రారంభిస్తారు. వారు బైబిలు నుండి నేర్చుకొనిన పాఠాలను తమ జీవితాలకు అన్వయించుకొనుటకు కఠినమైన సమయాన్ని ఎదుర్కొనవచ్చును. ఈ కారణముచేతనే మేము ప్రశ్నలు జవాబులు అనే ఒక విభాగాన్ని పెట్టియున్నాము, పాత విద్యార్థులను ఆ ప్రశ్నల ద్వారా సంధించవచ్చును మరియు నేర్చుకొనిన పాఠాన్ని నిజమన్నట్లుగా వారికి తెలియజెప్పండి. జవాబులు ముందుగానే చెప్పకండి, విద్యార్థులు ఆలోచించి చెప్పడానికి సమయమివ్వండి. వారు నేర్చుకొనినవాటిని జ్ఞాపకముంచుకొని చెప్పగలరు. కొన్నిమార్లు జవాబులను ఇవ్వనేకూడదు. కొన్నిమార్లు వారి చర్చను ప్రోత్సహించడం మంచిది, తద్వారా వారంతటికి వారే తమ స్వంత ఆలోచనల ముగింపుకు వస్తారు. కేవలం బైబిలుపరమైన వాస్తవాలు తెలుసుకోవడమే కాకుండా ఈ రోజుకు తగినట్లుగా జీవితానికి సంబంధించిన అన్వయాలు గూర్చి ఆలోచించడానికి సహాయము చేయండి. మీ తరగతిలో నమ్మకత్వపు వాతావరణాన్ని పెంచండి, తద్వారా పిల్లలు తప్పులు చేస్తామనే భయం లేకుండా స్వతంత్రంగా భద్రత భావముతో మాట్లాడుతారు. వారు ప్రశ్నలకు జవాబులను తమ స్వంతంగా ఇస్తున్నట్లయితే వారు ఎక్కువగా ఎదుగుతారు మరియు పరిపక్వతలోనికి వస్తారు.

ఈ కార్యక్రమములో ప్రతి వయస్సులోని విద్యార్థులను ఉత్తేజపరిచేందుకు మేము వివిధ రకాల ఐస్ బ్రేకర్లను అభివృద్ధి చేసాము. వాటిలో కొన్నిటికి తార్కిక, పరంపర మరియు విశ్లేషణాత్మక ఐస్ బ్రేకర్లు అని పెట్టాం. కార్యక్రమాన్ని ఆరంభించక మునుపు మీరు వాటిని అధ్యయనము చేయాలని మేము కోరుచున్నాం.

## ఆనంద క్షణాలు

పిల్లలు అన్ని విధములైన ప్రోత్సాహకాలను పొందుకోవడానికి సిద్ధంగా ఉంటారు, మరియు అందులో సంగీతము అనేది చాలా శక్తివంతమైనది. అందుచేత, సంగీతాన్ని సరిగ్గా ఉపయోగించినట్లయితే అద్భుతమైన ప్రభావం వారి మీద చూపుతుంది. దీనిని ఒక బాధ్యతగా ఉపయోగించండి, ప్రతి క్షణానికి సరియైన దానిని ఎన్నుకొనుట ఎలాగో నేర్చుకొనండి. ఇది భావోద్వేగపూరితమైన భద్రతను, నేర్చుకొనుటకు బలవంతమును, కేంద్రీకరించడానికి సహాయమును మరియు దేహముతో వ్యక్తము చేయడానికి అనుమతిని కలుగజేస్తుంది.

## వేదిక వెనుక (నాటిక/నమూన)

ఆ రోజు పాఠాన్ని పరిచయం చేయడానికి నాటికలు సిద్ధం చేయడం జరిగింది, ఖచ్చితంగా నాటికలు చూడడం ద్వారా మంచి వినోదం కలుగుతుంది, అలాగే అది మన మీద ఎక్కువ ప్రభావాన్ని చూపుతుంది. పిల్లలు నవ్వుచున్నప్పుడు లేక ప్రతి ప్రణాళికను విశ్లేషిస్తున్నప్పుడు, అప్పటికే వారు నేర్చుకుంటూ ఉంటారు! పిల్లల ఊహలను నిజం చేయడానికి మీ నాటికల కొరకు కొన్ని వస్తువులను వాడడం మంచిది.

పిల్లల వయస్సునుబట్టి పిల్లలు కనీసం 8 నిమిషాల శ్రద్ధను కలిగి ఉండేవిధంగా చూసుకోండి (ఒక సంవత్సరానికి ఒక నిమిషం చొప్పున లెక్క వేయండి). అనుకున్న సమయములో నాటిక అయిపోవునట్లుగా చూడండి, వారు వారమంతా జరిగే నాటికల కొరకు ఎదురుచూస్తూ ఉంటారు. వినోదాన్ని అందించడం మరువవద్దు! స్మృతి చిహ్నాలు (హస్తకళలు) హస్తకళాకృతులను చేసే సమయములో పిల్లల బాగా సంతోషిస్తారు, ఎందుకంటే వారు బొమ్మలను గీసి, క్రొత్త క్రొత్త వస్తువులను తయారు చేయడం అభ్యసిస్తారు కాబట్టి. ప్రతి హస్తకళాకృతిని పిల్లలలో చిన్నలకు, పెద్దలకు తయారు చేయబడింది; ప్రతియొక్కరు వాటిని ఉపయోగించుకుంటారు మరియు వారి వారి వ్యక్తిగత ఆలోచనలతో చేసి ముగిస్తారు.

## విన్యాసాలు (ఆటలు)

ఏ కార్యక్రమమైన ఆటలు లేకుండా సంపూర్ణం కాదు! ఈ విభాగములో మీరు అత్యద్భుతమైన ఆటలను కనుగొంటారు, పిల్లలు ఎంతో ఆసక్తికరంగా ఉంటారు మరియు ఎక్కువ వినోదాన్ని పొందుతూ ఉంటారు. ఈ ఆటలను చేసి చూపించడానికి మీకు కూడా చాలా సులభం. ఈ ఆటలకు కావలసినవన్ని చాలా చాలా చిన్న చిన్న వస్తువులే, వాటిని చాలా సులభంగా తక్కువ ఖర్చుతో దుకోవచ్చు. "జీవితపు విన్యాసం" అనే ఈ అద్భుతమైన కార్యక్రమములో వారు ఈ అద్భుతమైన అనుభూతులను పొంది బహుగా ఆనందిస్తారు.

## మీ స్వంతంగా చేయండి

ఈ అద్భుతమైన కార్యక్రమములో చిన్న చిన్న తంత్రాలు (ట్రిక్స్) తప్పనిసరి. "మీ స్వంతంగా చేయండి" అనే ఈ విభాగంలో పిల్లలు ఎక్కువ వినోదాన్ని కలిగి, ఆశ్చర్యపోతూ ఉంటారు. ఇందులో విశేషంగా ఉపాధ్యాయులు దర్శకత్వం వహించాలి, చాలా సులభంగా

వాతావరణాన్ని మార్చగలిగిన మంచి అవకాశం మీ చేతుల్లోనే ఉంది, అయితే ఎక్కువగా మెప్పించే తంత్రాలను ఉపయోగించండి. ఈ విభాగములో అద్దంతో చేసే కొన్ని మాయాజాల విన్యాసాన్ని తప్పకుండ జరిగించండి, ఇలా చేయడం ద్వారా ఆ తంత్రాలు ప్రేక్షకుల దృష్టిని ఆకర్షించగలుగుతాయి, వినోదాన్ని పంచుతాయి మరియు ఆశ్చర్యకరమైన ప్రదర్శనలను అందిస్తాయి. ప్రదర్శన చేయుటకు ముందుగా మేము మీకు ఇచ్చే ప్రతి అవకాశాన్ని అభ్యసించి ప్రయత్నించి చూడండి.

## చిన్ని ప్రదర్శకులు

ఈ విభాగములో పిల్లలు తాము కలిగియున్న నైపుణ్యతలను అభ్యసిస్తారు. వారిలో ఉన్నవి వారికే తెలియని క్రొత్త నైపుణ్యతలను నేర్చుకోవడానికి కూడా ఇది అద్భుతమైన అవకాశం. "చిన్ని ప్రదర్శకులు" తమకిష్టమైన ఇద్దరి పిల్లలను వాడుకుంటారు, ఆడుతారు మరియు ఊహించుకుంటారు – నేర్చుకునే పద్ధతిలో రెండు ప్రాముఖ్యమైన స్తంభాలు. ఈ విభాగములో వారికివ్వబడిన పనులను చేయాలని, చర్యలకు సంబంధించిన నియమాలను అనుసరించాలని పిల్లలు నేర్చుకుంటారు. చిన్ని ప్రదర్శకులు తమ సానుభూతిని కనుబరుచుటకు మరియు కొంచెం వినోదముతో మీకున్న నైపుణ్యతలను ఒక బృందంగా బలోపేతం చేసుకోవడానికి  ఇది ఒక అద్భుతమైన అవకాశం.

## ఇంటి వద్ద చేసే పని

పిల్లలు రోజంతా నేర్చుకొనినవాటిని వారి ఇంటి వద్ద తమ తల్లిదండ్రులు పరిశీలన చేయాలని పిల్లల తల్లిదండ్రులను ప్రోత్సహించాలని మేము కోరుచున్నాం, మీరు ఇంటి వద్ద చర్చించినవాటిని ఒక్కొక్కరిగా పంచుకోవాలని కోరుతున్నాం.

ఆప్యాయతతోకూడిన బంధాలను బలోపేతం చేయడానికి ఈ అభ్యాసం చేయడం ద్వారా పిల్లలు తమ్మును తాము ఎలా వ్యక్తం చేసుకోవాలో అనే విషయాలను మెరుగు పరచుకుంటారు.

# 1 సంతోషంగా ఉండు!

## భయం: తగినంత లేదనే భయం

## ఐస్ బ్రేకర్

*బైబిల్ పాత్రలు*

వెకేషన్ బైబిల్ స్కూలుకు హాజరైన పిల్లలు బైబిలును గూర్చి అనేక కథలను విని ఉంటారు. బైబిలునుండి అనేక పాత్రలను సంజ్ఞల ద్వారా చెప్పే ఆటను ఆడడానికి ఒక మంచి ఆలోచన ఏమనగా పిల్లలలో ఒకరు ఒక పాత్రను సైగలతో చెబుతారు, మిగిలినవారందరూ ఆ ఆటను గూర్చి చెప్పాలి. ఒక క్రొత్త నటుడిని మీరు ఎన్నుకొనిన తరువాత సమయం అయిపోయేంతవరకు కొనసాగించండి.

పిల్లలు వస్తుండగా ప్రతి విద్యార్థి వెనక బైబిలు పాత్ర యొక్క పేరును వ్రాసిన కార్డును అంటించవచ్చు.

పిల్లలు తమ గుర్తింపును బయటకి చెప్పకుండ వారు కార్డులను చదవాలి. తమ వెనకాల కలిగియున్న పాత్ర పేరు చెప్పడానికి ప్రతి యొక్క విద్యార్థి "ఔనా కాదా" అని అడగాలి.

## వేదిక వెనుక

జోకర్ కొన్ని మాయాజాల తంత్రాలు చేసిన తరువాత, తాడు మీద నడిచే తన స్నేహితుని వద్దకు వెళ్లి ఏడుస్తాడు. తనకు ఇంకా సరిపోలేదని భావించి, ప్రజల ఆకర్షించాలంటే, ప్రతిరోజు బాగా జరగాలంటే ప్రతిరోజు ఇంకా ఎక్కువ ప్రదర్శన చేయాలని పంచుకుంటాడు. సింహానికి తర్ఫీదునిచ్చే వ్యక్తి అటూ ఇటూ తిరుగుతూ ఉంటాడు, మరియు క్లౌన్ అతనిని చూసి, అతను ఎవరో అని ఆశ్చర్యపోతాడు.

## ప్రదర్శన ప్రారంభం

మట్టల ఆదివారం, లూకా.19:28-44

-తగినంత లేదనే భయం –

మనలో అనేకులకు అసంతృప్తి అనేది పీడిస్తుంటుంది. కొన్నిమార్లు మనకు తగినంత ఆహారము లేదని, మనం ఆకలితో అలమటిస్తామని భయపడుతూ ఉంటాం. బహుశః మనం హోటలలో లభించే ఆహారమును కోరుతూ ఉండవచ్చు లేక నిన్నటి రోజున మనకు రెండు పూటల భోజనం లేదని చింతిస్తూ ఉండవచ్చు. మిగతా సమయాలలో తగినంత కలిగియుండలేదనే మన భావాలన్నియు సామాజిక

మాధ్యమాలు మీద ఆధారపడియుంటాయి. మనం ఇతర ప్రజలను ఫేస్ బుక్కులోను లేక ఇన్స్టాగ్రామ్ అకౌంటులలో చూస్తూ ఉంటాం. మనం వారి నవ్వు ముఖాలను సముద్ర తీరాల దగ్గర చూస్తుంటాం, వారి కుటుంబం సంతోషంగా ఉండుటను చూస్తుంటాం. మన సంఘముకంటే వారి సంఘ ఫోటోలు బాగుగా ఉంటాయి. వాట్సాప్పులో కనిపించే విధంగా మన కుటుంబం ఎందుకు అంత సంతోషంగా లేదని ఆశ్చర్యపోతూ ఉంటాం. మనకు సరియైన బట్టలు లేనందువలన మనం పాఠశాలకు వెళ్ళుటకు ఇష్టం ఉండకపోవచ్చు.

కొన్నిమార్లు మన భయం మనం కలిగియున్నవాటినిబట్టి కాదు గానీ పాఠశాలవద్ద మనకు ఉండే స్నేహితులు. మనం గొప్పవాళ్లమయ్యుంటే బాగుండు అని కోరుకుంటాం. ఈ రోజు మేము కలిసిన క్లౌస్ చూసి కూడా అదే అనుకున్నాం, ప్రజలను ఎల్లప్పుడూ సంతోష పెట్టడానికి క్లౌస్ లాగా గొప్ప గొప్ప ప్రదర్శనలు ఇవ్వాలని అనుకున్నాం. తన మాయాజాల తంత్రాలతో ప్రజలను రంజింప జేయడానికి అతను ఎక్కువ ఒత్తిడిని కలిగియుంటాడు. కొన్నిమార్లు మనం కలిగియుండె సంతోషం కూడా దూరంగా ఉన్నట్లుగా కనిపిస్తుంది గానీ మనం ఆలోచించినంత దూరములోనైతే లేదు. “కేవలం సంతోషంగా ఉండుటకు” సాధ్యమే!

మనం కలిగియున్నవాటితోనే మనల్ని సంతృప్తిపరచాలని దేవుడు ఆశిస్తున్నాడు. మనం కలిగియుండె ప్రతి విధమైన బాధలను, భయాలను యేసు ప్రభువు ఈ భూమి మిద సంచరించేటప్పుడు కూడా కలిగియున్నాడు. యేసు తన శిష్యులతో 3 సంవత్సరాలు గడిపిన తరువాత, ఒక వారములోపే మనలందరికొరకు అంతిమ బలిగా మారబోవుచున్నాడని యేసుకు తెలుసు. మన పాప సంబంధమైన క్రియలకోరకు ఆయన మనకొరకు ఇలా బలియయ్యాడు. ఆయన ముందున్న ఘోరమైన శ్రమలను ఎదుర్కోవాలని ఆయనకు తెలిసి, భూమి మీద చివరి వారపు ఆరంభములో, ఆయన యెరూషలేములోనికి ప్రవేశించాడు. బహుశః శిష్యులందరు యేసు ప్రభువు గుర్రం మీద ఎక్కి, ఇరువైపుల ఒక గొప్ప సైన్యంతో, యూదులకు ఒక క్రొత్త రాజుగా యెరూషలేములోనికి ప్రవేశించాలని కోరుకున్నారేమో. యేసు ప్రభువు తన చుట్టూ ఉన్నటువంటి ప్రతియొక్కరి సూక్ష్మ ఆలోచనతో కూడిన ఒత్తిడిని గ్రహించగలిగాడు. నిజమైన రాజు అద్భుతమైన ఫేస్ బుక్ పేజీని, రాజరికానికి తగినట్లుగా ఒక మంచి గుర్రమును మరియు రథమును కలిగియుంటాడు. అయితే ఒక గొప్ప సైన్యముతో ఒక గొప్ప గుర్రం మీద వచ్చుటకు బదులుగా, ఆయన ఒక గాడిద మీద యెరూషలేములోనికి ప్రవేశించాడు! ఎటువంటి సైన్యం లేకుండా ఆయన ఒక చిన్న గాడిద మీద పట్టణములోనికి ప్రవేశించాడు.

ఏదిఏమైనా ప్రజలు ఇప్పటికి ఆయనకు ఇరువైపులా నడుస్తున్నారు, ఆయన గాడిద మీద వస్తున్నప్పుడు ప్రజలు తమ బట్టలను పరిచి, మట్టలను చేతిలో పట్టుకొని నడుస్తున్నారు. ఆయన యెరూషలేములోనికి ప్రవేశిస్తుండగా వారు గొప్ప కేకలతో వేడుక చేసుకున్నారు. అది ఒక గొప్ప వేడుక అని ఆయనకు తెలుసు, అయితే ప్రజలు దానిని అలా చూడలేకపోయారు. ఆయన వారిని రక్షించడానికి వచ్చాడని, వారందరూ నిజమైన ఆనందాన్ని మరియు జీవితములో సంతృప్తిని అనుభవించునట్లు చేయుటకు వచ్చాడని వారు చూడలేకపోయారు.

క్లౌస్ మాయాజాల తంత్రాలతో ఒక గొప్ప ప్రదర్శనను జరిగించాడు గానీ అతను ప్రజలను నవ్వించలేకపోయాడు. అతను కేవలం నవ్వడానికి అవకాశం మాత్రమె ఇచ్చాడు. ఈ రోజు మనం సాహసం చేయడానికి ఇష్టపడినట్లయితే, దేవుడు మనకు కూడా నవ్వడానికి అవకాశం ఇస్తున్నాడు మరియు మన జీవితాలతో సంతృప్తి కలిగి జీవించుటకు అవకాశం ఇస్తున్నాడు. మీరు ఇతరులతో మీ జీవితాన్ని పోల్చుకోవడం ఆపి, సంతోషంగా ఉండగలరా? తగినంత లేదనే భయాలను ప్రక్కకు పెట్టి, మీరు కలిగియున్నవాటితో సంతోషంగా జీవించగలరా? మనలో ఎవరికీ పరిపూర్ణమైన జీవితం లేదు. అయితే మనమందరం మనం కలిగియున్న జీవితాలతో “కేవలం సంతోషంగా ఉండగలం” అంతే!

## కంఠత వాక్యం

సామెత 15:13 " ఆనందంగా ఉండే హృదయం వదనాన్ని వికసించేలా చేస్తుంది. మనోవేదన ఆత్మను కృంగదీస్తుంది."

# స్మృతి చిహ్నలు

## సన్నివేశం



**కావలసిన వస్తువులు**

- వేదిక నమూన (ఒక కాగితం ఒక విద్యార్థికి)
- క్రయాన్స్ లేక రంగులు
- గ్లూ (లేక, అంటు) లేక టేప్
- కత్తెరలు

**సూచనలు :**

1. ప్రతియొక్క నమూనా చిత్రాన్ని కత్తిరించండి లేక విప్పదీయండి.
2. నమూనా చిత్రాలకు రంగులు అద్దండి.
3. చుక్కల చుక్కల లైన్ల మీద, చెప్పినట్లుగా మడవండి.
4. అవి గట్టిగా కరచుకొనునట్లుగా వాటిని అంటుతో (లేక, గ్లూతో) అంటించండి.
5. వాటిని వేదిక మీదకి పంపించండి.
6. అన్ని పాత్రలను వేదిక మీద ఉంచండి!

ఫోటో నకలు ఈ అంశ ముగింపులో ఇవ్వబడియున్నది...

# ఇప్పుడు మీరే ప్రయత్నించండి

విన్యాసములో ఆకర్షించే ఒకానొక ప్రదర్శన ఏమనగా సాహసాలు చేయడం. ఎటువంటి సందేహములేకుండా అదే వేడుకలలో మనం రకరకాలు ప్రదర్శనలు ఇచ్చే నైపుణ్యతలుగల వ్యక్తులను చూసి ఆశ్చర్యపోయాం.

కార్యాక్రమానికి హాజరయ్యే వారిని ఆశ్చర్యపోయేలా చేసే వ్యక్తిగా మీరు ఉండాలని మేము కోరుతున్నాం. మేము ఇక్కడ చెప్పే కొన్ని ట్రిక్స్ (లేక, తంత్రాలు) అనుసరించి, మీరు అభ్యసించాలి, మీరు వాటిని నేర్చుకోవడానికి, వాటికి బదులుగా క్రొత్తవి చెప్పడానికి మీకు సంపూర్ణ స్వాతంత్ర్యం ఉన్నది.


### *మ్యాగ్నెటిక్ పెన్సిల్ (అయస్కాంతపు పెన్సిల్)*

మీ చేతిలో ఆకర్షించే అయస్కాంతపు శక్తి ఉన్నట్లుగా పిల్లలను నమ్మించే ప్రదర్శన చేయండి. ఈ ప్రక్కన ఉన్నటువంటి చిత్రములో ఉన్నట్లుగా మీ చేతి వెనుకటి భాగాన్ని ప్రేక్షకుల వైపుకు త్రిప్పి, మరొక చేతితో పెన్సిలును పట్టుకొని చూపించడమే ఈ మొదటి తంత్రం (లేక, ట్రిక్), అలా చేస్తూ మిగిలిన వ్రేళ్ళతో ఒత్తి పట్టుకుంటూ, మీరేదో శ్రమ పడుతున్నట్లుగా నటించి పిల్లలను నమ్మించాలన్న మాట.




ఇంకొక తంత్రం ఏమనగా మీరు తొడుగుకున్న గడియారం బెల్టు క్రిందకి ఒక చిన్న కట్టె పుల్లను పెట్టుకొని, పెన్సిల్ మీద వచ్చేటట్లుగా (లేక, పెన్సిలును ఒత్తి పట్టుకునే విధంగా) చేసి చూపించడమే.





## విన్యాసాలు

*వదులుగా ఉన్న టువంటి తాడు*



*కావలసిన వస్తువులు :*

- టేప్, ప్లాస్టిక్, లేక చాక్ పీస్
- గడియారం లేక స్టాప్ వాచ్

సూచనలు :

- 5 మీటర్ల గీతను గీయండి లేక మార్క్ చేయండి.
- గంపును సమంగా విభజించండి.
- పిల్లలు గీత గీసిన దాని మీద ఒక కాలుతో ఎగురుకుంటూ వెళ్ళాలి, వెనక్కి మరలా తిరిగి రావాలి; ఎవరైతే ఆ గీత మీదనుండి ప్రక్కకు వస్తారో, వారు మరలా ఆరంభ స్థితికి వచ్చి మరలా కుంటు కుంటు వెళ్ళాలి.
- ప్రతి విద్యార్థికి 3 అవకాశాలు ఉంటాయి. ఒకవేళ ఆ విద్యార్థి మూడవసారి కూడా తప్పిపోతే, అతను చివరి గీత వద్దకు వస్తాడు మరియు 10 సెకెండ్ల సమయం జతజేయబడుతుంది.
- తక్కువ సమయములో చేసి ముగించిన విద్యార్థుల గుంపు మాత్రమె గెలుస్తుంది.

*పెద్ద పిల్లల కొరకు కొంచెం విభిన్నంగా తయారు చేయడం జరిగింది. ఒక చిన్న చిక్కుల పెట్టెను చిత్రీకరించండి. పాల్గొనే ప్రతి యొక్కరు తమ కళ్ళకు గంతులు కట్టుకొని, అందరు గీసిన వాటి మీదనే నడుచుకుంటూ వెళ్ళాలి.*

## ఇంటి వద్ద చేసే పని

***చిన్న థియేటర్***





పిల్లలు రోజంతా నేర్చుకొనినవాటిని పునః పరిశీలన చేయాలని పిల్లలను మరియు తమ తల్లిదండ్రులను ప్రేరేపించాలని మేము కోరుచున్నాము. కుటుంబంగా వాటిని కొన్ని నిమిషాలు ఒక్కొక్కరిగా పంచుకోవాలని మనవి.

***కావలసిన వస్తువులు :***


- ధాన్యపు పెట్టె
- రంగుల కాగితం
- కత్తెరలు మరియు అంటు (లేక, గ్లూ) లేక టేప్


**సూచనలు :**


- ఎక్కువ వెడల్పు ఉన్న వైపుల బాక్సును (లేక, పెట్టెను) కత్తిరించి, ఒక వేదికగా తయారు చేయండి.
- మీకు ఇష్టమైనట్లుగా రంగుల కాగితముతో అలంకరించండి.
- కాగితముతోనే 2 పాత్రలకు సంబంధించిన బొమ్మలను కత్తిరించి, వాటిని చిన్న కట్టె పుల్లలకు అతికించండి.


రోజంతా నేర్చుకొనిన పాఠాన్ని (లేక, కథనాన్ని) తిరిగి రూపుదిద్దే ఆలోచనయైయున్నది, తద్వారా ఒక కుటుంబంగా వారు పాత్రలను మరింత మెరుగ్గా రూపుదిద్దండి.

# విద్యార్థుల పుస్తకాలు









## ప్రశ్నలు మరియు జవాబులు

**1. – దేవుడు చేసిన వాటినిబట్టి నీవు ఎప్పుడైనా అసంతృప్తి పొందావా?**

అవును, చాలాసార్లు మనం కలిగియున్నవాటితో మనం సంతృప్తి కలిగిలేం, ఉదాహరణకు, మన విశ్వాసం సన్నగిల్లిపోవడం. ఏది ఏమైనా, దేవుని ప్రణాళికలు పరిపూర్ణమైనవని మనం అర్థం చేసుకున్నప్పుడు, ప్రజలగా మనం అర్థం చేసుకొనని విషయాలు ఉంటాయి. ప్రభువే మనతో పని చేయుటకు అవకాశమిచ్చినప్పుడు, జీవితములో జరిగే ప్రతి పరిస్థితిని ఆనందించడం మొదలు పెడతాం. యెషయా.55:9.


**2.- కొన్ని క్లిష్ట పరిస్థితులనుబట్టి మీరు ఎప్పుడైనా దేవునికి ఫిర్యాదు చేశారా?**


అవును, కొన్నిమార్లు మనం కలిగియున్నవాటితో అసంతృప్తిని కలిగియుండడమనేదే కాకుండా, దేవునికి ఫిర్యాదు కూడా చేస్తాం. ఏది ఏమైనా అటువంటి పరిస్థితులలో మనం ఎక్కువమార్లు మన నిర్ణయాలతోనూ, మన ప్రవర్తనతోనూ స్పందించవలసిన అవసరం ఉంటుంది. మన జీవితములో సంభవించే కఠినమైన పరిస్థితులలో దేవుడు మనలను హత్తుకుంటాడు. అప్పుడు ఆయన మాత్రమె మనకు సమాధానమును, నెమ్మదిని (తృప్తిని) అనుగ్రహిస్తాడని అర్థం చేసుకొనుటకు ఆరంభిస్తాం. రోమా.5:1.

**3.- ఒకవేళ యేసు ప్రభువు మీకు ముందుగా వెళ్లి, కోవిడ్-19 రోగులను స్వస్థపరిచే అద్భుతాలు చేయడం మీరు కన్నులారా చూచినట్లయితే, మీ స్పందన ఎలాగు ఉంటుందో?**

ప్రజల మధ్యన దేవుడు చేసే అద్భుతాలు చూస్తున్నప్పుడు , ఖచ్చితంగ మొట్ట మొదటిగా మనం భావోద్వేగాలకు లోనవుతాం, లేక మనం భయానికి గురి కావచ్చు లేక మౌనంగా ఉండిపోవచ్చు కూడా. ఎటువంటి పరిస్థితిలోనైనా మనం ఆయనను వెంబడించుటను నేర్చుకోవచ్చు మరియు యేసు చేసిన లేక యేసు మనకొరకు చేసే ప్రతిదానికొరకు సాక్ష్యులుగా ఉండవచ్చును. మత్తయి.16:24.



సంతృప్తికర


మీకు కలిగియున్న వాటి
విషయమై సంతృప్తి
కలిగియుండండి



# స్మృతి చిహ్నాలు


జీవిత విన్యాసం!
యేసుతో సాహసం చేయుట
సామెత 15:13 "ఆనందంగా ఉండే హృదయం
వదనాన్ని వికసింపజేలా చేస్తుంది. మనోవేదన
ఆత్మను కృంగదీస్తుంది."
Equip & Grow


భద్రత

# 2 కేవలం దీనిని చేయండి!

భయం : తప్పులు లేక పొరపాట్ల భయం.

## ఐస్ బ్రేకర్

*కలిపండి మరియు కలవండి*

వివిధ రంగుల గోలీలను లేక చెక్క ముక్కలను లేక కాగిత ముక్కలను సిద్ధం చేసుకోండి.

పిల్లలలో ప్రతి ఒక్కరు ఒక్కటి లేక అనేక గోలీలను (లేక మీరు సిద్ధపరచిన వస్తువులను) తీసుకోమని చెప్పండి. ఒక్కొక్క రంగుకు ఒక్కొక్క అర్థమును నియమించండి. ఉదాహారణకు :

నీలం : కుటుంబ

పచ్చని : పాఠశాల

పసుపు : స్నేహితులు

ఎరుపు : అభిరుచులు

బ్రౌన్ : సంగీతం / సినిమాలు

వారి చేతిలో ఎన్ని వస్తువులున్నాయో వాటిని బట్టి అన్ని సంగతులను గూర్చి వారు మాట్లాడవలసియుండవలెను. ఉదాహారణకు, వారి దగ్గర రెండు పసుపు వస్తువులుంటే, వారు స్నేహితులను గూర్చి రెండు విషయాలను పంచుకోవాలి.

## వేదిక వెనుక

త్రాడు మీద నడిచే తన స్నేహితుని వద్దనుండి క్లౌన్ ఒక పాఠం నేర్చుకుంటాడు. అతను త్రాడు మీద నడిచే ప్రయత్నం చేస్తాడు గానీ నడిచే ప్రతిమారు భయ భయంగా ఉంటాడు. అతను భయపడి త్రాడు మీద నుండి క్రిందకి పడిపోతాడు, తరువాత ప్రయత్నించడానికి కూడా ఇష్టపడడు. క్రింద ఒక త్రాడు ఉంది, అది తనను పట్టుకుంటుందని తన స్నేహితుడు తనని ఒప్పించే ప్రయత్నం చేస్తాడు, అయితే క్లౌన్ ఆ త్రాడు మీద నడిచి, దాటే ప్రయత్నం చేస్తే, తనకు జరగకూడనివి జరుగుతాయేమో అనే విపరీతమైన భయంతో ఉంటాడు. వైఫల్యం చెందాననే భయం తనను ప్రయత్నించకుండా ఆపిందా? సింహానికి తర్ఫీదునిచ్చే వ్యక్తి మరలా అటూ ఇటూ తిరుగుచున్నాడు, అప్పుడు తన స్నేహితులు తనతో ఉండాలని కోరుచున్నాడని క్లౌన్ చెప్పాడు.

## ప్రదర్శన ప్రారంభం!

పేతురు యేసును 3 సార్లు తిరస్కరించాడు, లూకా.22:34, 54-62

-తప్పులు లేక పొరపాట్లు అనే భయం-

దేనికొరకైన ప్రయత్నించి విఫలమవుతామనే భయాన్ని మనం ప్రతిరోజు ఎదుర్కొంటూ ఉంటాం. మనం తప్పులు చేయడానికి భయపడతాం. ప్రజలు దీనిని గూర్చి ఏమంటారు? మనం క్రింద పడి ముఖానికి మట్టిని కరిపించుకోవలసిందేనా? కొన్నిమార్లు మనం

ఈ భయాన్ని జయించి, ముందుకు వెళ్లిపోతూ ఉంటాం మరియు క్రొత్తవాటిని ప్రయత్నం చేస్తూ ఉంటాం! బహుశః మనం వినోదాన్ని కలిగియుంటాం మరియు ఆ విషయములో మనం బాగానే ఉంటాం అనిపిస్తుంది! లేక మనం ఆ విషయంలో బాగా ఉండకపోవచ్చు, అప్పుడు మనం విరమించుకోవాలని నిర్ణయించుకుంటాం. అయితే క్రొత్త వాటిని ప్రయత్నించకుండ వైఫల్యాల భయాలు మనలని ఆపినప్పుడు జీవితములో మనకు లభించే అవకాశాలు బాగా తగ్గిపోతాయి.

త్రాడు మీద ప్రయత్నించడానికి కూడా ఇష్టపడని మన స్నేహితుడు క్లౌన్ లాగా ఇది ఉంటుందని చెప్పవచ్చును. త్రాడు మీద నడవగలడో లేదో కూడా అతనికి ఆలోచన లేదు. "కేవలం దీనిని చేయడానికి" కూడా అతనికి ఇష్టం లేదు.

బయటికి అడుగు పెట్టి, ప్రయత్నించడానికి యేసు మనలను ప్రోత్సహిస్తున్నాడు. పడవలోనుండి బయటకు అడుగుపెట్టి, నీళ్ళ మీద నడిచి రమ్మని ఒకరోజు ఆయన పెతురుకు చెప్పాడు! పేతురు యేసు చెప్పిన విధంగానే చేశాడు, నీళ్ళల్లో మునిగిపోయాడు. అయితే, భయపడవలసిన అవసరం లేదు లెండి, ఎందుకంటే అతను మునిగిపోకుండా యేసు అతనిని రక్షించాడు. అంతమంది శిష్యులలో ఈ శిష్యుడు మాత్రమె పడవలోనుండి బయటకి రావడానికి ఇష్టపడ్డాడు, అప్పుడు యేసు ఎంతగానో సంతోషించాడు. ఈ రోజు బైబిలు కథలో, పేతురు మరియొకమారు తనకున్న భయాలన్నీ ప్రక్కకు పెట్టి, ప్రయత్నించడానికి ఇష్టపడ్డాడు. "ప్రభువా, మీతోపాటు చెరసాలకైనా, మరణానికైనా వెళ్ళడానికి నేను సిద్ధంగా ఉన్నాను" అని ప్రభు భోజన సంస్కారములో అతను యేసుతో చెప్పాడు. పేతురు ధైర్యముగా ఉండగలనని అనుకున్నాడు.

పేతురు ఈసారి తప్పు చేయబోవుచున్నాడని లేక విఫలం చెందుతాడని యేసుకు ముందే తెలుసు. ఈసారి పేతురు ధైర్యం వహించడానికి బదులుగా తనకి యేసే తెలియదు అని పేతురు చెప్పబోవుచున్నాడు. "ఈరోజు కోడి కూయక ముందే నీవు మూడు మార్లు బొంకుతావని (అబద్ధం చేబుతావని)" యేసు పేతురుతో చెప్పాడు. అయితే భవిష్యత్తులో పేతురు ధైర్యము వహిస్తాడని, తను నమ్మిన వాటికొరకు నిలవబడుటాడని కూడా యేసుకు ముందే తెలుసు!

యేసు బంధించబడిన తరువాత, ఏమి జరుగుతుందో చూడడానికి పేతురు దూరంగా నిలుచున్నాడు. ప్రజలందరూ చలి మంట కాచుకొనుచుండగా అతను కూడా వారితో కూర్చొన్నాడు, మరియు వారు యేసును గూర్చి మాట్లాడుకొనుచుంటిరి. అక్కడ

పనిచేసుకునే అమ్మాయి పేతురును చూసి, యేసుతోపాటు పేతురు కూడా తిరుగడం చూచినట్లుగా, “వారిలో నువ్వు కూడా ఒకడివి కదా” అని పేతురును అడిగింది. “అతను ఎవరో నాకు తెలియదు” (ఈ మాట అబద్ధం) అని పేతురు చెప్పాడు. పేతురు యేసును 3

సార్లు తిరస్కరించిన తరువాత, కోడి కూసింది. ఈ సారి పేతురు తప్పిదం చేసినప్పటికిని, పేతురు ప్రయత్నించడమును ఆపకుండా ముందుకు కొనసాగాడు. కొన్నిమార్లు అతను చాలా ధైర్యవంతుడిగా ఉండి, యేసువద్దకు అనేకమంది ప్రజలను నడిపించాడు. పేతురు బలమైన శిష్యుడిగా మారిపోయాడు మరియు ఆదిమ సంఘములో నాయాకుడిగా ఎంచబడ్డాడు. ఈరోజు క్లౌన్ లాగా పేతురు గారు ప్రయత్నించడానికి ఇష్టతను చూపించకపోయి ఉన్నట్లయితే ఇంత గొప్ప కార్యాలు జరిగేవి కావు. వైఫల్యాల భయాలలో చిక్కుకుపోయిన అనుభవాలు ఉన్నాయి కాబట్టి క్రొత్త వాటిని ప్రయత్నించడం మీకు నాకు చాలా కష్టమవుతుంది. తప్పిదం లేక

పొరపాటు జరిగినందున మనం నవ్వవలసిన అవసరం లేదు. అయితే ఇలా జరగడం ద్వారా మన జీవితాలు ఒంటరితనానికి మరియు నిరాస నిస్పృహలకు నడిపిస్తుంది. మనం అన్నిటిని బాగా చేయలేని పరిస్థితిలో ఉన్నప్పటికిని, మనం బయటకు అడుగు వేసి, క్రొత్త వాటిని ప్రయత్నం చేయాలంతే. కొన్నిమార్లు మనం పేతురు చేసినట్లుగా తప్పులు చేస్తాం. పొరపాట్లు లేక తప్పులు దొర్లుతాయనే భయాన్ని ప్రక్కకు పెట్టి, “కేవలం దీనిని చేసుకుంటూ” వెళ్ళడానికి ఇష్టపడగలరా?

## కంఠత వాక్యం

***సామెత 30:5 " దేవుని మాటలన్నీ పవిత్రమైనవే. ఆయన్ని ఆశ్రయించే వారికి ఆయన డాలు."***

## విన్యాసాలు

**అడ్డుగా పెట్టవలసినవి : వలయం**



***కావలసిన వస్తువులు :***

- **ఒక వలయం**
- **అవకాశం ఉంటె : వలయమును చిత్రములో చూపిస్తున్నట్లుగా మండుచున్న అగ్నివలె అలంకరించండి.**

**సూచనలు :**

- **పిల్లలందరూ వరుసగా నిలుచొని, అడ్డుగా పెట్టిన వలయం గుండా ఎగిరి**

బయటకు వచ్చేటట్లుగా చేయండి.

- మొదటి విద్యార్థి దాటిన తరువాత ఆ వలయం నేల మీద ఉందో లేదో చూడండి.
- ఎవరైతే క్రింద పడవేయకుండ ఆ వలయం దాటుతారో వారి మీదకి వలయం పెట్టి చూపించండి.

- ప్రతి స్థాయిని వారు గెలుస్తూ పాయింట్లను కూడబెట్టుకుంటూ ఉంటారు.

పెద్ద పిల్లలకు కొంచెం విభిన్నంగా చేయండి. వారు వలయం దాటే సమయములో వారి చుట్టూ వారు తిరుగుతూ దాటమని చెప్పండి. అలా చేసేటప్పుడు వారికి హాని కాకుండా జాగ్రత్తపడండి.

## ఇప్పుడు మీరు ప్రయత్నించండి

*అంగీలను మార్చండి*



మీరు అక్కడ తిరుగుతూ ఉన్నప్పుడే వారందరి ముందు మీ అంగీని మార్చుకోండి. ఇక్కడ ఉపయోగించే తంత్రం ఏమనగా మూడు అంగీలను ధరించుకోవడమే – లోపల టి షర్టు, దానిపైన అంగీ మరియు దానిపైన మరొక టి షర్టు. పైన వేసుకున్న టి షర్టును విప్పదీసేటప్పుడు తలపైనుంచి తీసి, దానిని అంగి కాలర్ వెనుకాల మడిచి ఉంచండి. ఈ తంత్రాన్ని మీరు ప్రేక్షకులకు మీ వీపును చూపిస్తున్న సమయములో చేయాలి. ఆ సమయములో పైన వేసుకున్న టి షర్టును తీసి, దానిని మడిచి అంగి కాలర్ వెనకాల దాచి పెట్టండి. ఆశ్చర్యం! ఇప్పుడు మీరు ఇంకొక అంగీని ధరించుకున్నారు. టి షర్టులు మరియు అంగి విభిన్న రంగులలో ఉంటే బాగుంటుంది.

వీటన్నిటిని ప్రేక్షకుల ముందు చేసే దానికి ముందుగా ఎక్కువమార్లు అభ్యసించాలని గుర్తుంచుకోండి.

## స్మృతి చిహ్నాలు

*బ్యాడ్జీ*




**కావలసిన వస్తువులు :**

- బ్యాడ్జీ నమూన
- మెడల్ (ఒక్కొక్కరికి 1 ).
- 1 మీటరు కర్లీ రిబ్బన్ (ఒక్కొక్కరికి 1).
- ఒక్కొక్కరికి 20 బీడ్స్
- అవకాశం ఉంటే : క్రయాన్స్, పెన్సిళ్ళు, లేక మార్కర్లు


**సూచనలు :**

1. నమూనాలోని ప్రతి భాగాన్ని కత్తిరించండి లేక విప్పదీయండి.
2. బ్యాడ్జీకి రంగులు వేయండి.
3. గుర్తు చేయబడినవాటిన దగ్గర కర్లీ రిబ్బనును తొడిగించండి.
4. కర్లీ రిబ్బనుకు ఇరువైపుల బీడ్సును (గుండ్లను) ఎక్కించండి.
5. ఇప్పుడు ఆ రిబ్బనుకు ముడివేసి, దానిని మీ మెడకు తగిలించుకోండి.


ఫోటో కాపి కాగితం ఈ అంశ ముగింపులో ఉన్నది.

# విద్యార్థుల పుస్తకాలు


| | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| బో | ట్ | త్రి | సు | ఉ | యే | క్షి | ఉ | భీ | తి |
| బా | ద్ | ఋ | ఆ | ర్ | సు | స్వి | త్రి | ర్ | ఋ |
| ఋ | ఆ | నే | నం | బా | ద్ | ఋ | ర | క్షి | త |
| డ | ఋ | క్షి | ద్ | ర్ | ట్ | స్వి | ఋ | ర్ | బా |
| నా | అ | త్రి | ఉ | నే | య్లై | ఉ | చా | ల | నే |
| రా | భీ | య | సు | క్షి | టా | ర్ | సు | ద్ | ఉ |
| నే | ద్ | త్రి | శ | ర్ | ఆ | నే | బా | త్రి | వి |
| లే | ఋ | త్రి | క | స్వి | భీ | క్షి | యి | ర్ | శ్వా |
| ఓ | ర్ | సు | ద్ | ఋ | ర్ | నే | బ | భీ | సం |
| క్షి | భీ | ఆ | క్షి | స్వి | డ | భీ | ల్ | నే | క్షి |
| ప్ర | య | త్న | ద్ | ఋ | ఉ | త్రి | సు | బా | ఆ |



పునరావృతం కానటువంటి ఒక సంఖ్య ఉంది. అది ఏది? **13**
మూడుసార్లు పునరావృతమైన ఒక సంఖ్య ఉంది, అది ఏది? **10**
ఎక్కువ సార్లు పునరావృతమైన ఒక సంఖ్య ఉంది, అది ఏది? **2**



3
14
5
6



## ప్రశ్నలు మరియు జవాబులు

1.- మీరు ఎప్పుడైనా భయపడ్డారా, దేవుడు మీతో ఉన్నాడని తెలిసినా కూడా దానిని ఎదుర్కోలేదా?

కొన్నిమార్లు మనం చేసిన సిగ్గుమాలిన పనిని గూర్చిన సత్యాన్ని చెప్పాలంటే భయపడతాం, లేక ఆ సమయములో హాని చేసిన ఇతర స్నేహితులను కలుపుకొనుటకు మనం భయపడతాం. మనం తీసుకునే నిర్ణయాలకు పరిణామాలను ఎదుర్కొనక తప్పదు గానీ మనం ధైర్యంగా నిజాయితీగా ఉండగలిగితే మనకు అర్థం కావడానికి దేవుడు సహాయం చేస్తాడు, అప్పుడు మనం ఎదుర్కునే పరిణామాల బాధ చాలా తక్కువగా ఉంటాయి. రోమా.8:37.

2.- మీరు ఎప్పుడైనా యేసును కాదన్నారా (లేక, తిరస్కరించారా), అలా చేసినందుకు మీకు ఎలా అనిపించింది?


అనేక సందర్భాలలో మన జతపనివారలతోను లేక స్నేహితులతోను మనం మాట్లాడవచ్చును గానీ మనం అలా మాట్లాడుకుండ మనలో ఉండే భయం మనల్ని అడ్డుకుంటుంది. అలా జరిగినప్పుడే మన విశ్వాసాన్ని మరియు యేసును ఉపేక్షిస్తున్నామని అర్థం. ఆయన మనల్ని త్రోసివేయనందుకు మనం అనేకమార్లు విసిగిపోయియుండవచ్చు లేక బాధపడుతూ ఉండవచ్చును. బాధపడడం ద్వారా ఒకప్పుడు మనం చేయని క్రొత్త అవకాశాలను చేయడానికి ప్రేరేపిస్తుంది. 1 యోహాను.1:9.

3.- ఇతరుల ముందు మీ మంచి మిత్రుడు మీరెవరో తెలియదన్నప్పుడు మీకు ఏమనిపిస్తుంది?

మనలని ఏడిపించే విధంగా చేసిన స్నేహితుని మీద చాలాసార్లు కోపగించుకుంటాం గానీ అతను నీ స్నేహాన్ని కాదానుకుంటే, ఆ స్నేహాన్ని జీవితాంతం పోగొట్టుకుంటారు. కొన్నిమార్లు మొదటి అనుభూతి నిరాశకు గురవుతుంది, ఆ తరువాత కోపం మరియు మనకు అవమానం కలుగజేసినవారిని తిరస్కరిస్తాం. మనం పాపులమైనప్పటికిని యేసు మనలను ఎంతగా ప్రేమించాడో అనేదానికి ఈ ఉదాహరణ ఒక మంచి నిదర్శనం, ఆయన మరణం ద్వారా మనకు జీవం కలిగెను. రోమా.5:8.


# స్మృతి చిహ్నాలు


సామెత ౩౦:5 " దేవుని మాటలన్నీ పవిత్రమైనవే. ఆయన్ని ఆశ్రయించే వారికి ఆయన డాలు."
Equip & Grow
పిల్లలే ప్రముఖులు


సామెత ౩౦:5 " దేవుని మాటలన్నీ పవిత్రమైనవే. ఆయన్ని ఆశ్రయించే వారికి ఆయన డాలు."
Equip & Grow
పిల్లలే ప్రముఖులు


సామెత ౩౦:5 " దేవుని మాటలన్నీ పవిత్రమైనవే. ఆయన్ని ఆశ్రయించే వారికి ఆయన డాలు."
Equip & Grow
పిల్లలే ప్రముఖులు


సామెత ౩౦:5 " దేవుని మాటలన్నీ పవిత్రమైనవే. ఆయన్ని ఆశ్రయించే వారికి ఆయన డాలు."
Equip & Grow
పిల్లలే ప్రముఖులు


సామెత ౩౦:5 " దేవుని మాటలన్నీ పవిత్రమైనవే. ఆయన్ని ఆశ్రయించే వారికి ఆయన డాలు."
Equip & Grow
పిల్లలే ప్రముఖులు


సామెత ౩౦:5 " దేవుని మాటలన్నీ పవిత్రమైనవే. ఆయన్ని ఆశ్రయించే వారికి ఆయన డాలు."
Equip & Grow
పిల్లలే ప్రముఖులు

# 3 మీరు మీలాగ ఉండండి!

## భయం : యథార్థంగా ఉండే భయం లేక హానికలుగుతుందనే భయం

### ఐస్ బ్రేకర్

పెద్దలవలె పిల్లలు కూడా అనేకమార్లు దైనందిన జీవితమును గూర్చి ఫిర్యాదులు చేయుట మీద ఎక్కువ దృష్టిని పెట్టియుంటారు మరియు వాటినుండి కలిగే ఆశీర్వాదములను గుర్తించడం మరిచిపోతూ ఉంటారు.

"మీ ఆశీర్వాదములను లెక్కించుకోండి" అనే చర్య వారెందుకు కృతజ్ఞత కలిగియుండాలనే విషయానికి వారి మనస్సులు అనుకూలమయ్యే విధంగా చేస్తుంది. '...నేను ఆశీర్వదించబడియున్నాను" లేక "...నేను కృతజ్ఞత కలిగియున్నాను" అనే మాటలను ఉపయోగిస్తూ పిల్లల మధ్యన తిరగండి; వారు దేనికొరకు ఆశీర్వదించబడియున్నారో చెప్పిస్తూ ఈ పై మాటలు పూర్తి చేయాలని పిల్లలను అడగండి. ఇలా చేయడం చాలా సులభంగా ఉంటుంది. దీనినే చాలామందితో చెప్పించండి. వారిని అడిగేటప్పుడు హాస్యం పుట్టించుటకు వారిని చీమ స్వరముతోను, ఎలుగుబంటి స్వరముతోనూ, మెల్లగా, ఇంకా మొదలగు స్వరములతోను అడగండి. ఆ క్షణానికి మీరు అలా విభిన్నంగా చేస్తే, హాస్యం పుడుతుంది.

పెద్ద విద్యార్థులకైతే, చిన్న చిన్న బహుమాన పెట్టెలలో పెట్టె సమయములో వారు పొందిన ఆశీర్వాదములను మరియు కృతజ్ఞతలను వ్రాయమని వారిని అడగవచ్చు. పిల్లల రాకమునుపే ఆ పెట్టెలను దాచిపెట్టండి; పిల్లలను ఆహ్వానించే సమయానికి ఈ నిధులుగల పెట్టెలను వెదకమని పిల్లలను అడగండి.

వారినందరినీ ఒక దగ్గరికి చేర్చి, వారి స్నేహితులతో కలిసి ఆశిర్వాదములను చదువుటకు వంతులువారిగా ప్యాకెట్లను తెరువుమని వారికి చెప్పండి.

## వేదిక వెనుక

జోకర్ మేకప్పుతో కూడిన తన ముఖాన్ని జోకర్ చిత్రీకరిస్తున్నాడు (పేంటింగ్ వేస్తున్నాడు), అ తరువాత గట్టి త్రాడు పైన నడిచే తన స్నేహితుని వద్దకు వెళ్లి ఏడుస్తాడు. తనకు హాని కలుగుతుందనే భయముతో కూడిన భావాలన్నీ అతను పంచుకున్నాడు. తాను ఎవరని ప్రజలు గుర్తించకుండా లేక చూడకుండా తాను గీసిన తన బొమ్మ క్రింద దాక్కోవాలని

అనుకున్నాడు, ఎందుకంటే ప్రజలు ఒకవేళ తనను ఇష్టపడకపోతే, తాను వేసే జోకులకు నవ్వకపోతే? ఎలా అని భయపడ్డాడు. జోకర్ సింహానికి తర్ఫీదు ఇచ్చే వ్యక్తిని ప్రజలతో నవ్వుతు, మంచి సమయాన్ని గడుపుతున్నట్లుగా చూశాడ

మరియు వారి స్నేహాన్ని చూసి అసూయ పడ్డాడు. తను సింహానికి తర్ఫీదునిచ్చే వ్యక్తికి కూడా స్నేహితుడిని అన్నట్లుగా ప్రజలందరిలో పిల్లలతో అతను అన్నీ పంచుకున్నాడు.

## ప్రదర్శన ప్రారంభం!

**పిలాతు ముందు యేసు దేవుడని తెలియజెప్పిన విధానం,**

**లూకా.23:1-4, 13-16**

**భయం : యథార్థంగా ఉండే భయం లేక హాని కలుగుతుందనే భయం**

ప్రతిరోజు మనం ఇతరులతో యథార్థంగా ఉండే భయముతోను మరియు వారినుండి హాని కలుగుతుందనే భయముతోను జీవిస్తూ ఉంటాం. ఈ రోజు మన స్నేహితుడు జోకరువలె మన నిజ స్వరూపం ప్రజలకు కనబడకుండా దాచుకోవాలనే శోధనను ఎదుర్కొంటూ ఉంటాం, మనం నటించే ముఖాన్ని ధరించుకుంటూ ఉంటాం. కొన్నిమార్లు నవ్వు రాకపోయినా నవ్వు వచ్చినట్లుగా నటిస్తూ ఉంటాం లేక ఆటపాటలలో మనం కూడా ఉండాలని అందరు కోరుకుంటున్నారని మనమే ఆలోచించి మనకు ఇష్టం లేకపోయినా పాఠశాలవద్ద ఆటపోటిలలో పాల్గొనుటకు వెళ్తాం. ఎలా ఉన్నావయ్య లేక ఎలా ఉన్నావమ్మ అని మిమ్మల్ని ఎప్పుడైనా ఎవరైనా అడిగారా, అప్పుడు మీరు లోపల ఎంత బాధపడుతున్నా "బాగున్నాను" అని చెప్పారు కదా? "మీరు మీకులాగా" ఉండడానికి మీరు ఎప్పుడైనా బాధపడ్డారా?

మనమందరం ఈ భయాలన్నీ ఎదుర్కున్నాం, యేసు కూడా ఎదుర్కొనియున్నాడు. ఈ రోజు మన బైబిలు కథలో, యేసు అప్పటి రాజపాలకుడైన పిలాతు వద్దకు తీసుకురాబడుతాడు మరియు ప్రజలందరూ యేసును సిలువ మరణానికి అప్పగించాలని అడుగుతూ ఉండేవారు! ప్రజలందరూ యేసు మీద చాలా కోపాన్ని పెట్టుకున్నారు మరియు ధర్మశాస్త్రాన్ని మీరి, తిరుగుబాటు చేసిన వ్యక్తియని యేసుపై నేరారోపణ చేశారు. అయితే అవన్నీ తప్పుడు నేరారోపణలు!!! మీరు

చేయని నేరానికి మీరు ఎప్పుడైనా నిందకు గురయ్యారా? యేసు హానికి గురికావలని కోరుకునే సమయం కాదిది. ఆయన రాజపరిపాలకుడైన పిలాతుతో యథార్థంగా ఉండాలకోలేదు గానీ ఆయన ఎవరన్నది చెప్పే సమయమిది. వాస్తవానికి ఆయన ఎవరన్న విషయాన్ని దాచిపెట్టాలనుకున్నాడు. “నీవు యూదులకు రాజువా? అని పిలాతు యేసును అడిగినప్పుడు, ఆయన యథార్థంగా “నీవన్నట్టే” అని జవాబిచ్చాడు.

అవును, నిజమే నవ్వు రాకపోయినా నవ్వినట్లు నటించే సమయాలు వస్తాయి. జీవితములో అతి భయంకరమైన పరిస్థితులు ఎదురుపడతాయి, అప్పుడు మనల్ని మనం సంరక్షించుకోవాలి. అయితే అనేక సందర్భాలలో, యేసువలె మనం ఇతరులతో యథార్థంగా ఉండి, మనం ఎవరిమో చెప్పాల్సిన అవసరత ఉంది. ప్రజలు మీరు ఎలా ఉండాలనుకుంటున్నారనే విషయముతో సంబంధం లేదు, లేక మీ గురించి వారేమనుకుంటున్నారని మీరు ఆలోచించాల్సిన పనిలేదు. మీరు మీకులాగా ఉండడం చాలా మంచిది. కొన్నిమార్లు మన స్నేహితులతో మన నిజ స్వరూపాన్ని చూపించం, వారిని జారివిడుచుకుంటాం. లేక మనకు స్నేహితులే లేనరన్నట్లుగా, మనం ఒంటరివారమన్నట్లుగా, మనలో ఏమి లేదన్నట్లుగా మనం చూపించుకుంటూ ఉంటాం. నిజమైన స్నేహితులను మనం చేసుకోవాలంటే మనం ప్రజలతో యథార్థంగా, నటించకుండా ఉండాలి; మనం వేసుకున్న మాస్కును తీసివేయాలి, జోకరు ముఖానికి వేసుకున్నట్లుగా మన ముఖానికి వేసుకున్న మేకప్పును తీసివేయాలి. మనం నిజమైన యథార్థమైన సంభాషణలు జరిగిస్తామో, మనం లోతైన విషయాలను గూర్చి మాట్లాడుకుంటాం, అప్పుడే మనం ఒకర్నొకరు సంబంధించిన వారమన్నట్లుగా స్వంత వ్యక్తులుగా భావిస్తాం. వేషధారణతో కాకుండా, మనం ఉన్నది ఉన్నట్లుగా చూపించుకుంటే బాగుంటుంది.

యేసు చంపబడాలని కోరుకోలేదు, అయితే ఆయన కాని వ్యక్తిగా ఎవరో అన్నట్లుగా నటించాలని కూడా కోరుకోలేదు. యథార్థంగా ఉండడం చాలా భయానకమైనది గానీ అది ఉత్తమ జీవితానికి నడిపిస్తుంది! హాని జరుగుతుందేమో అనే మీ భయాలను ఎదిరించి, “మీరు మీలాగా ఉండాలనుకుంటున్నారా?”

## కంఠత వాక్యం

యెషయా 43:4 " నువ్వు నాకు ప్రియుడివి, ప్రశస్తమైనవాడివి. నేను నిన్ను ప్రేమిస్తున్నాను. కాబట్టి నీకు ప్రతిగా జాతులను, నీ ప్రాణానికి బదులుగా జనాలను అప్పగిస్తున్నాను."

## స్మృతి చిహ్నాలు

### *<u>చిన్న విన్యాసపు గుడిసె</u>*




***కావలసిన వస్తువులు :***

- **విన్యాసపు గుడిసె యొక్క నమూన**
- **కత్తెరలు**
- **అంటు (లేక, గ్లూ)**
- **క్రయన్లు, పెన్సిళ్ళు, లేక మార్కర్లు.**

1. **నమూనాలోని ప్రతి భాగాన్ని కత్తిరించండి లేక విడదీయండి.**
2. **వృత్తములోని భాగానికి రంగులు అద్దండి, అది విన్యాసానికి పైకప్పుగా ఉంటుంది.**
3. **గుర్తు చేయబడిన లైను మీద నడిమికి వృత్తాన్ని కత్తిరించండి.**
4. **ఇవ్వబడిన స్థలములో దీర్ఘ చతురస్ర ఆకారాన్ని అంటించండి, ప్రతి యొక్క బొమ్మ భాగాన్ని అంటించండి.**
5. **వృత్తాకారములో ఉన్నదానితో మీరు చేసిన పైకప్పుకు పై భాగములో జెండా పెట్టడానికి ఒక పళ్ళను కుట్టుకునే పుల్లనుగానీ (లేక, టూత్ పిక్) లేక అగ్గిపుల్లనుగానీ పెట్టండి.**
6. **దీర్ఘ చతురస్ర ఆకారములో ఇవ్వబడినవాటిని చేయండి.**
7. **దీర్ఘ చతురస్ర ఆకారమును చుట్టి ఇవ్వబడిన చోట దానిని అతికించండి.**
8. **గుడిసె పైకప్పును బొంగువలె చుట్టినదానికి అతికించండి.**
9. **మీరు చెప్పినవన్ని చేయడానికి ఇవ్వబడిన చిత్రాన్ని చూడండి.**

**ఫోటో కాపి కాగితం అంశపు చివరి భాగములో ఇవ్వబడియున్నది.**


## చిన్ని ప్రదర్శకులు

### *<u>బ్యాలన్సర్</u>*

**పిల్లలకొరకు చేయబడిన ఒకానొక మొదటి చర్య ఏమనగా మోటార్ నైపుణ్యతలను సమతుల్యం చేయడం. దీనిని చేయడం కొరకు, ఇంటిలోపల దొరికే వస్తువులనే అనగా విరిగిపోకుండా ఉండే వస్తువులైన గడ్డి పొరక, ప్లాస్టిక్ కట్టె మరియు ప్లాస్టిక్ గిన్నె లాంటివి ఉపయోగిస్తాం.**

ఈ విభాగములో పిల్లలు తమ మోటార్ నైపుణ్యతలను సమతుల్యం చేసేదానిని నేర్చుకొనేటప్పుడు తమ చర్యలను కూడా ఎలా సమతుల్యం చేసుకోవాలో అనే విషయాన్ని కూడా నేర్చుకుంటారు.
లేక ఈ చర్యను పిల్లలు తమ అరచేతులలో ఒక కర్రను పెట్టుకొని సాధ్యమైనంత సమయమువరకు నిలువబెట్టాలి (లేక, క్రింద పడకుండ జాగ్రత్తగా సమతుల్యం చేయాలి).

ఒకసారి విద్యార్థులు కర్రను నిలువబెట్టుటకు నేర్చుకొనిన తరువాత, ప్లాస్టిక్ కప్పును (లేక, గిన్నెను) ఉపయోగించి మరింత కఠినమైన విషయాలను చేయడం నేర్చుకునేందుకు ఎదగాలి. గిన్నెను తలక్రిందలు చేసి కర్రపైన ఉంచాలి, ఇప్పుడు ఆ కర్రను అరచేతిలో పెట్టుకొని సమతుల్యం చేయాలి. ఈ విధంగా వారు 2 వస్తువులతో సమతుల్యం చేయడం నేర్చుకుంటారు, అలా చేస్తూ చేస్తూ వారు త్రాడు మీద నడిచే స్థాయికి వస్తారు.



## విన్యాసాలు


*<u>గురిని ముట్టు</u>*

***కావలసిన వస్తువులు :***

**పారదర్శకతలేని అట్ట ముక్క లేక ఫ్యాబ్రిక్ వస్తువును తీసుకొని, 1మీటర్ అడ్డం మరియు 2మీటర్లు పొడువు ఉన్నటువంటి 10 కాగితాలు తీసుకొనండి, లేక మీకు అందుబాటులో ఉన్నవాటిని తీసుకొని బంతి రూపములో చేయండి.**

**సూచనలు**

ఇద్దరు పిల్లలు (ఒక్కొక్కరు ఒక్కొక్క గుంపునుండి రావాలి) ఆ అట్ట ముక్కను (లేక, ఫ్యాబ్రిక్ ముక్కను) పట్టుకోవాలి. ఒక గుంపువారు ఆ అట్ట ముక్క వెనుకాల నిలబడాలి, మిగిలిన గుంపువారు ఆ అట్ట ముక్కకు ఎదురుగా వరుసగా నిలవబడాలి.




అట్ట ముక్క వెనుకాల నిలబడిన పిల్లలు సమానంగా నిలబడకుండా, తక్కువ ఎక్కువగా కనబడే విధంగా నిలబడాలి.
ముందు నిలబడిన పిల్లలు ఒకరి తరువాత ఒకరు వస్తూ, సుమారు 1.50 మీటర్ల దూరములో నిలబడి, ఒక్కొక్కరు 10 కాగితపు బంతులు తీసుకొని, వెనకాల నిలబడినవారిని కొట్టాలి.

గుంపులోని పిల్లలందరూ కొట్టిన తరువాత, వారు అట్ట ముక్క వెనకాల వెళ్లి నిలబడుతారు. వెనకాల ఉన్న వారు ముందుకు వచ్చి నిలువబడుతారు.

ఎన్ని ఎక్కువ కాగితపు బంతులతో అట్ట ముక్క వెనకాల నిలువబడినవారిని కొడుతారో వారే ఈ ఆటలో గెలుపొందుతారు.

పెద్ద విద్యార్థులైతే 2 మీటర్ల దూరములో నిలువబడాలి మరియు వారికి తమ కాగితపు బంతులతో కొట్టడానికి కేవలం 30 సెకెండ్ల అవకాశం మాత్రమే ఉంటుంది.

## ఆనంద క్షణాలు

పిల్లలు దేవునిలో ఎటువంటి గుర్తింపును కలిగియున్నారని స్థాపించుటకు, వారెవరని తెలుసుకొనుటకు మరియు వారి ఉద్దేశ్యం ఏమిటని చెప్పుటకు ఇదొక ప్రత్యేకమైన సమయం.

అబ్నేరు గారు వ్రాసిన "ఐ డి" అనే పాటను కూడా పొందుపరిచాము.. ఈ పాటలో మీరు ప్రతియొక్కరు తాము కలిగియున్న విలువైన గుర్తింపును మరిచిపోకూడదని మీరు వారికి బోధించవచ్చు....

వచ్చిన పిల్లలందరితో ఈ పాటను, సంగీతాన్ని విని ఆనందించండి గానీ సాహిత్యం మాత్రం నొక్కి చెప్పి నేర్పించండి.


## ఇంటి వద్ద చేసే పని


*చిన్న చిత్రమందిరం*


ఈ రోజు పిల్లలందరూ నేర్చుకొనినవాటిని జ్ఞాపకం చేసికొనుటకు తమ తల్లిదండ్రుల సహాయముతో ధాన్యపు డబ్బాలతో చేసిన చిన్న చిత్ర మందిరమును ఉపయోగించుకొనుమని పిల్లలకు చెప్పండి.


*ఇంటివద్ద ఇటువంటి చర్యను చేయడానికి సమయాన్ని కల్పించుకొనుమని పిల్లలను ప్రోత్సహించండి.*


# విద్యార్థుల పుస్తకాలు

















## ప్రశ్నలు మరియు జవాబులు

1. మీరు చేయని తప్పులను గూర్చి మీరు ఎన్నిమార్లు నిందలకు గురయ్యారు? అప్పుడు మీకు ఎలా అనిపించింది?

మన పేరును, మనకున్న నిజాయితీతోకూడిన గుర్తింపును చెడగొట్టి, మనలను బాధపెట్టాలని ఎవరైనా తలంచినప్పుడు మనం చేయని నేరాలకు (లేక, తప్పులకు) నిందలను మనం ఎదుర్కొనవలసి ఉంటుంది. అప్పుడు మనం స్పందించే తీరు చాలా ఘోరంగా ఉంటుంది, మనకున్న మానాన్ని కాపాడుకోవాలనుకుంటాం. మనల్ని బాధ పెట్టినవారిని శపించాలనుకుంటాం. అయితే దేవుడు మనల్ని క్షమించినట్లుగా మనం కూడా వారిని క్షమించాలని దేవుడు మనకు చెబుతున్నాడు. ఈ విధంగా మనం ఆయన పిల్లలమని చూపించుటకు దేవుడు మన విశ్వాసాన్ని బలపరుస్తాడు. మత్తయి. 5:11-12.


2.- మీరు ఎవరనే విషయాన్ని గూర్చి మీరు ఎప్పుడైనా అబద్ధం చెప్పారా? ఎందుకు?

క్రైస్తవులముగా మనకుండే ఒకానొక భయం ఏమనగా యేసును ఎరగని కుటుంబంతో లేక పని వద్ద, పాఠశాలవద్ద, ప్రజలు ఉండే స్థలాలలో అంగీకరించబడకపోవడం. కొన్నిమార్లు వారి ద్వారా అంగీకరించబడాలనే వెదుకులాటలో క్రీస్తునందున్న మన గుర్తింపును పోగొట్టుకుంటాం. మీరు దేవుని బిడ్డలైనందుకు సిగ్గుపడనక్కరలేదు. మనం సిగ్గుపడకుండు నిమిత్తం, ప్రభువు మనకున్న గుర్తింపును బలపరచుకోవడానికి ప్రేమను మరియు జ్ఞానాన్ని అనుగ్రహిస్తాడు. యిర్మీయా.15:19; రోమా.1:16.


3.- పాఠం యొక్క ముఖ్య నీతి సూత్రం ఏమిటి? దానిని మీ జీవితంలో ఎలా అన్వయించుకుంటారు?

ప్రతిరోజు యథార్థతను అన్వయించుకోవడం చాలా కష్టమైన విషయమే, అనేకమార్లు అనేకమైన కారణాలనుబట్టి, ఇతరులు ఏమంటారనే భయాన్నిబట్టి యథార్థంగా ఉండడానికి భయపడతాం. ఒక స్నేహితునికొరకు, ఒక కుటుంబం కొరకు నిలబడుటకు, ప్రతి విషయములో మనం సత్యమే చెప్పాలని దేవుడు తెలియజేస్తున్నాడు, ముఖ్యంగా మనమెవరం అనే విషయానికి వచ్చినప్పుడు సత్యం చెప్పాలి. యథార్థముగా ఉండడం అనేది అనేక స్థలాలలో మనకొరకు తలుపులను తెరవగలిగిన తాళపు చెవిలాంటిది.

# స్మృతి చిహ్నాలు



Equip & Grow
పిల్లలే ప్రముఖులు
జీవిత విన్యాసం!
యేసుతో సాహసం చేయుట
ఈ దినము దేవుని కొరకు నీవు ఏమి ఇవ్వగలవు?
ఏదైనా ఒకదానిని చిత్రించి అందులో రంగులు నింపండి
" నువ్వు నాకు ప్రియుడివి, ప్రశస్తమైనవాడివి. నేను నిన్ను ప్రేమిస్తున్నాను. కాబట్టి నీకు ప్రతిగా జాతులను, నీ ప్రాణానికి బదులుగా జనాలను అప్పగిస్తున్నాను."
యెషయా 43:4
ఇక్కడ అంటించండి

జీవిత విన్యాసం!
యేసుతో సాహసం చేయుట
ఇక్కడ అంటించండి

# 4 కేవలం నమ్మండి!

## భయం : రోగం లేక బాధలనే

### ఐస్ బ్రేకర్

*కలిపండి మరియు కలవండి*

వివిధ రంగుల గోలీలను లేక చెక్క ముక్కలను లేక కాగిత ముక్కలను సిద్ధం చేసుకోండి.

పిల్లలలో ప్రతి ఒక్కరు ఒక్కటి లేక అనేక గోలీలను (లేక మీరు సిద్ధపరచిన వస్తువులను) తీసుకోమని చెప్పండి. ఒక్కొక్క రంగుకు ఒక్కొక్క అర్థమును నియమించండి. ఉదాహారణకు :

నీలం : కుటుంబ

పచ్చని : పాఠశాల

పసుపు : స్నేహితులు

ఎరుపు : అభిరుచులు

బ్రౌన్ : సంగీతం / సినిమాలు

వారి చేతిలో ఎన్ని వస్తువులున్నాయో వాటిని బట్టి అన్ని సంగతులను గూర్చి వారు మాట్లాడవలసియుండవలెను. ఉదాహారణకు, వారి దగ్గర రెండు పసుపు వస్తువులుంటే, వారు స్నేహితులను గూర్చి రెండు విషయాలను పంచుకోవాలి.

### వేదిక వెనుక

కసరత్తు చేయువారు కొన్ని వినూత్నమైన కసరత్తులను చెయడమును జోకర్ చూస్తున్నాడు. (వీలైతే కొన్ని కసరత్తులను చేస్తున్న వీడియోను యుట్యూబులో చూపించండి లేకపోతె మీ తోటివారిని ఆ రీతిగా నటించమని చెప్పండి.) వాళ్ళలో ఎవరైనా క్రింద పడితే అది ఎంత నొప్పిగా ఉంటుందో అని అతడు ఆలోచించుచున్నాడు. వాళ్ళు క్రింద పడితే దెబ్బలు తగులకుండా ఉండడానికి అక్కడ ఒక నెట్టు ఏర్పరచియున్న సంగతి అలాగే వాళ్ళు క్రింద పడకుండ ఉండడానికి వారి నడుములకు కట్టియున్న త్రాడును అతడు గమనించలేదు. అతడు నమ్మడానికి ఇష్టపడుచున్నాడా? సింహముకు తర్ఫీదు ఇచ్చు వ్యక్తి అక్కడ తిరుగుచున్నది జోకర్ గమనించి అతనితో మాట్లాడడానికి ధైర్యాన్ని కూడాగట్టుకుంటాడు కానీ అతని దగ్గర మాట్లాడటానికి తిరిగి భయపడతాడు.

కసరత్తు చేయగల ఆటగాళ్ళు. నేను క్రింద పడితే ఈ నెట్టు నన్ను పట్టుకోగలదా?

## ప్రదర్శన ప్రారంభం!

సిలువపై యేసు మరణం, లూకా.23:26-49

- రోగం లేక బాధలనే భయం -

మన ప్రపంచము అత్యధికమైన రోగమును భాదలను చూస్తుంది. కోవిడ్ రోగాలు, భూకంపాలు మరియు వరదలు వంటి అనేక రకములైన మహమ్మారి రోగాలు ఎక్కువ అవుతున్నాయి. మన చుట్టూ రోగం మరియు భాదలను చూస్తున్నాము. ఈనాటి జోకర్ లాగా మనము చూడలేని వాటిని గూర్చి భయపడుచున్నాము మరియు భవిష్యత్తు కాలములోనున్న సంగతులను గూర్చి చింతించుచున్నాము.

యేసు తోటలో ప్రార్థించుటకు వెళ్లినప్పుడు ఆయనకు భవిష్యత్తులో సంభావించబోవు బాధను గూర్చి దుఃఖించాడు. ఆయనను బంధించి చెరసాలలో వేస్తారని ఆయనకు తెలిసియుండెను. ఆయనను కొట్టి, ఆయన ముఖముపై ఉమ్మివేస్తారని ఆయనకు తెలుసు కాబట్టి దేవుడు రాబోవు ఆ భాదను తొలగించగలడేమో అని దేవునిని అడిగాడు. అయితే యేసు దేవునియందు "కేవలం నమ్మకం" కలిగియుండుటకు సిద్ధపడ్డాడు!

ఆయన ఎరిగియున్న రీతిగానే, యేసును వారు బంధించారు. వారు ఆయనను కొట్టారు మరియు ఆయనను చూసి నవ్వారు. ఆయనకొరకు వారు ఒక సిలువను సిద్ధపరచి దానిని ఆయన చేత కొండపైకి మోయించారు. ఆ సిలువకే ఆయనను మేకులతో కొట్టి అందరి ఎదుట చనిపోవుటకు ఆయనను విడిచిపెట్టారు. ఇదంతా జరుగుచున్నప్పుడు వాటిని ఆయన ఆపియుండవచ్చు. ఆయనే దేవుడని వారితో చెప్పి ఆ సిలువనుండి దిగివచ్చియుండవచ్చు. అయితే మన చెడు ప్రవర్తనకొరకు మౌల్యము చెల్లించడానికి ఆయన ఆ సిలువపై అలాగే ఉండిపోయేను. మనము చేసిన పాపములకొరకు ఆయన ఆ సిలువ మీద శిక్ష అనుభవించాడు. ఆయన చేయు బలియాగం ద్వారా నిన్ను రక్షించుచున్నాడని ఆయన ఎరిగియుండెను! మన నమ్మకమును సంపాదించుకోడానికి యేసు ఆ సిలువ మీదనే ఉండిపోయెను. మన పాపములు మరియు చెడు ప్రవర్తన నుండి విడుదల కలుగుటకు ఆయన ఈ విధంగా చేసెను!

ఈ రోజు మీరు ఎటువంటి భాద లేక రోగం విషయంలో భయపడుచున్నారు?

యేసుయందు ఎందరు నమ్మికయుంచుతారో మరియు ఆయన నామమును ఎవరు పిలుస్తారో వారందరూ రక్షించబడుదురని పరిశుద్ధ గ్రంథము తెలియజేస్తుంది. దేవునియందు "కేవలం నమ్మకం" కలిగియుండుట, యేసును విస్వసించి మరియు ఆయనకొరకు మన హృదయాలను తెరవడానికి నీకు నాకు ఒక మంచి అవకాశం ఉంది. ఇది చిన్న విషయంగా ఉన్నప్పటికి అది చాలా కష్టకరమైన పనియైయున్నది అయినప్పటికి మన హృదయాలను తెరిచి ప్రభువైన యేసు క్రీస్తునందు విశ్వాసం ఉంచినయెడల మనము క్రైస్తవులు లేక విశ్వాసులు అవుతామని పరిశుద్ధ గ్రంథము

తెలియజేస్తుంది. మనము దేవుని పిల్లలుగా మారుతం! దేవుడు మనలను తన కుటుంబములోనికి చేర్చుకొని మన హృదయాలలో ఆయన ప్రవేశిస్తాడు. మనము పరిపూర్ణులైయామని దీని అర్ధము కాదు. మనం ఇదివరకు అనుభవించిన భయములు మరియు చెడు ప్రవర్తన విషయంలో అదే పోరాటం ఉంటుంది. అయితే ఈ పోరాటం మరియు భయములను

మనం ఎదుర్కున్నప్పుడు మనలో నివసిస్తున్న దేవుడు మనకు సహాయం చేస్తాడు! ఈ రోజు మీరందరూ కలిసి ప్రార్థించాలని మరియు దేవుని పిల్లలుగా మారుటకు ఇష్టపడుచున్నారా? మీ జీవితములో దేవుని మీద "కేవలం నమ్మకం" కలిగియుండుటకు ఇష్టపడుచున్నారా?

నాతో కలిసి ప్రార్థించండి.

"ప్రియ యేసయ్య, నా చెడు ప్రవర్తనకొరకు మీరు సిలువలో మరణించినందుకు మీకు వందనాలు. నా రోగమును భాదలను నీవు తొలగించి బలియగంగా మారినందుకు వందనాలు. పరిశుద్ధ గ్రంథము తెలియజేస్తున్న విధంగా నీవు నా కొరకు జీవించి మరణించినందుకు నీకు వందనాలు. ఈ రోజే నీవు నా హృదయంలోనికి రండి. నాకు ఎన్ని భయములు ఉన్న నీయందు నమ్మికయుంచడానికి ఈ రోజు నేను నిర్ణయించుకొనుచున్నాను. దయచేసి నా హృదయంలోనికి రండి మరియు నా జీవితమునకు నాయకుడుగా ఉండండి. ఆమెన్."

## కంఠతవాక్యం

కీర్తనలు.118:8 " మనుషులను నమ్ముకోవడం కంటే యెహోవాను ఆశ్రయించడం మేలు."

## ఆనంద క్షణాలు

ఒక్క క్షణము ఆగి జోష్లా మరియు పై త్సశే రచించిన "ఎన్కౌంటర్ విత్ గాడ్" అనే పాటను ధ్యాన పూర్వకంగా వినండి. మన జీవితమును మన సర్వమును దేవునికి అర్పించుకోవడం ద్వారా మన ప్రతి అవసరతలు పూరింపబడుతాయి అని ఈ పాట మనకు జ్ఞాపకం చేస్తుంది.

ప్రతి అబ్బాయి మరియు అమ్మాయిలో దేవుని ప్రసన్నత కార్యము చేయును గాక, ప్రతి అబ్బాయి అమ్మాయి ఆశీర్వాదపు పాత్రలుగా మారుదురు గాక మరియు మీరు ఉన్న స్థలములో రక్షణ విడుదల పొంగిపోర్లును గాక.

## స్మృతి చిహ్నాలు

*గుడారము లేక టెంట్*

*కావలసిన వస్తువులు:*

- గుడారము యొక్క నమూనా
- రంగులు లేక క్రేయోన్స్
- కత్తెర
- 1 కాగితపు ముక్క





*సూచనలు*

1. నమూనా ముక్కలకు రంగులు వేయండి
2. ప్రతి ముక్కను కత్తిరించండి
3. ఆకును పైకి క్రిందికి అంటే జిగ్ జాగ్ ఆకారంలో మడవండి.
4. ఈ రీతిగా మడచిన ఆకు ఒక చివర గుడారము ద్వారముకు అంటించండి మరియు మరియొక చివరలో యేసు బొమ్మను అంటించండి.
5. ఇవ్వబడిన స్లిప్పును గుడారపు ద్వారము మీద యేసు బొమ్మను ముస్తున్నట్లు అంటించండి.

*ఫొటోకాపీ కాగితం అంశం ముగింపులో ఉంటుంది.*

## చిన్ని ప్రదర్శకులు


*విన్యాసములో బలవంతుడు*



పిల్లల ఎదుగుదలకొరకు పిల్లల భంగిమ నియంత్రణను వృద్ధి చేయడం చాలా ప్రాముఖ్యం. ఈ కార్యకలాపములో పిల్లలు తమ భంగిమను కాపాడుకునే సామర్థ్యమును పరీక్ష చేస్తారు. వారి పాదాలలో బలము

నింపుకొని, వారి చేతుల ద్వారా విద్యుత్తును ఉపయోగిస్తూ, త్రాడు మరియు నాలుగు బంతులు గానీ లేక ప్లాస్టిక్ డబ్బాలు గానీ తీసుకురావాలి.

మొట్ట మొదటిగా 5 మీటర్ల పొడవుగల లావు త్రాడును తీసుకోవాలి. ఆ త్రాడుకు రెండు వైపుల ఉన్నటువంటి కొనలను ముడి వేయాలి.



పిల్లలను నాలుగు గుంపులుగా చేసి, ఒక్కొక్క గుంపులోనుండి ఒక్కొక్క వ్యక్తిని ఎన్నుకొని ఆ త్రాడు లోపలికి పిలవాలి. ఈ

నలుగురు పిల్లలు త్రాడును తమ నడుముల దగ్గర పెట్టుకొని, చతురస్ర ఆకారములోనికి మారి, వారి ప్రక్కనే పెట్టిన వస్తువు వైపుకు లాక్కుంటూ వెళ్ళాలి. ఆ నాలుకు వస్తువులు పిల్లలకు

మూడు అడుగుల దూరములో పెట్టబడి ఉంటాయి. ఇక్కడ చేయవలసినదల్లా ఆ వస్తువును అందరికంటే ముందుగా అందుకోవడమే.

## విన్యాసాలు

*కోతిని లాక్కుంటూ వెళ్ళడం*

*కావలసిన వస్తువులు*

3 మీటర్ల పొడవనున్న 2 త్రాళ్ళు

2 ప్లాస్టిక్ వలయాలు (హులా హుప్స్)

*సూచనలు*

ప్రతియొక్క త్రాడును హూప్.కు (వలయానికి) కట్టండి


ఆరంభ గీతను మరియు గురి ముట్టవలసిన గీతను వేసుకోండి

ఐదు నుండి పది మంది పిల్లలు ఉండే విధంగా గుంపులను విభజించండి

ప్రతి గుంపునుండి ఒక పిల్లవాడిని పిలిచి త్రాడుతో కట్టిన వలయాన్ని లాగమని చెప్పండి.


ప్రతి గుంపులోని వ్యక్తి ఆ హూప్ (వలయం) ద్వారానే వెళ్ళాలి.


ఆ వలయం గుండా తమ గంపువారినందరిని ఎవరైతే లాగుతారో వారే ఈ ఆటలో విజేతలు.





పెద్ద పిల్లల కొరకు అదనంగా విభిన్నమైన నియమాన్ని పెట్టవచ్చు, ఎవరైతే ఆ రింగును జారి విడుస్తారో, వారు మరల మొదటినుండి ఆరంభించాలని చెప్పండి.

# విద్యార్థి పుస్తకాలు










తర్ఫీదు : 5
సర్కస్ ఓనర్ : 1
ఇంద్రజాలకుడు : 3
జోకర్ : 
కసరత్తు చేయగల: 4
ఆటగాడు : 2

## ప్రశ్నలు మరియు జవాబులు

1.- భవిష్యత్తులో మీకుండే అతి పెద్ద ఆందోళన ఏమిటి? దానితో మీరు ఎలా వ్యవహరిస్తారు?

మనం ఆందోళన చెందే ఎన్నో విషయాలు ఉంటాయి, అది సహజమే. మంచిది, ప్రపంచాన్నే వణికించిన కోవిడ్ వైరస్ లాంటివి మన బలానికి అతీతమైన పరిస్థితులకు దారి తీసింది, ఇలా ఉన్నప్పుడు భవిష్యత్తులో ఏమి జరుగుతుందో అనే దానిని గూర్చి ఆందోళన చెందనివారెవరు? అనేకులకు తమ భవిష్యత్తు నిలకడగా ఉండదు, కుటుంబంలో అవసరతలు తీరలేదనే భయం లేక మన కలలు సార్థకం కాలేదే అనే భయంతో ఉండిపోతున్నారు. మన భవిష్యత్తును గూర్చి మనకు ప్రశాంతతను తీసుకురావాలని దేవుడు కోరుకుంటున్నాడు. మనం బాగుండాలని, మనం ఎప్పటికి క్రింద పడకుండా తలెత్తుకొని నడవాలని ఆయన కోరుకుంటున్నాడు. దీనిని ప్రక్కకు పెడితే, పరిస్థితి ఎలాంటిదైనా మనలో ఆయన ప్రేమ పరిపూర్ణమయ్యింది. ఆయన మనకు తన ప్రేమను చూపిస్తున్నాడు మరియు సమృద్ధికరమైన జీవితాన్ని అనుగ్రహిస్తున్నాడు. దేవునియందు విశ్వాసముంచుట ద్వారా ఆ భయాలన్నిటిని ఎదుర్కోవాలి. యిర్మియా.17:7-8 (మీ విద్యార్థులు దీనిని వ్యక్తిగతంగా చదవమని చెప్పండి).


2.- దేవుడు తన కుమారుడైన యేసు మరణం ద్వారా మనకిచ్చిన నిత్య జీవమనే వరాన్నిబట్టి మీరు ఎలాంటి కృతజ్ఞతను కలిగియున్నారు?

కృతజ్ఞత కలిగియుండడం ప్రతియొక్కరు చేయరు, యేసు క్రీస్తునందు విశ్వాసముంచిన విశ్వాసియైనా చాలామార్లు కృతజ్ఞత కలిగి ఉండరు. అయితే మనం చూసే ప్రతి నూతన రోజు కొరకు వందనాలు చెబితే, దానిని గూర్చి మాట్లాడుకుంటే, లేక మనకుండే కష్టాలలో ఆయనను స్తుతించగలిగితే దేవుడు ఎంతగానో సంతోషిస్తాడు. మనం మనలను గూర్చి బాధపడుతూ, మనం ఒంటరివారమని నమ్మేదానికంటేను దేవునిని స్తుతించడం అనేది చాలా ఉత్తమమైన పని. కీర్తన. 138:7-8.


3.- దేవునిని నమ్మాలంటే మీకు కష్టమనిపిస్తుందా? ఎందుకనిపిస్తుందా?

ప్రతీది మనపైన ఆధారపడి ఉందని మనం ఆలోచిస్తున్నామంటే దేవుడు లేకుండా మనం ఏమైనా సాధించవచ్చునని మనం నమ్ముచున్నామని అర్థం. అయితే అది సరియైనది కాదు. మనం బాగా నడుచుకోవాలని దేవుడు కోరుచున్నాడు, అయితే మనం బాగుండాలంటే కేవలం దేవునియందు విశ్వాసం ఉంచడం ద్వారానే సాధ్యం, ఆయన మన అందరిపట్ల ప్రత్యేకమైన ప్రణాళికలను కలిగియున్నాడు. ఒక విధంగా ఇది మనలను ప్రభువునందు విశ్వాసాన్ని జారి విడుచుకునే విధంగా చేయకూడదు, ఎందుకంటే ఆయనవలన మనం అద్భుత కార్యములు చేయవచ్చు మరియు ఆయన లేకుండా మనం ఏమీ చేయలేం. “ద్రాక్షావల్లిని నేను, తీగెలు మీరు. ఎవడు నాయందు నిలిచియుండునో నేను ఎవనియందు నిలిచి యుండునో వాడు బహుగా ఫలించును; నాకు వేరుగా ఉండి మీరేమియు చేయలేరు” – యోహాను.15:5. అయితే కష్ట సందర్భాలలో దేవునియందు నమ్మిక ఉంచడమనేది మనలను కష్టాలకు గురి చేసినప్పటికిని, దేవునియందు నమ్మిక ఉంచడమే ప్రధానమవుతుంది. మనకు లభించవలసిన సమాధానం (లేక, ప్రశాంతత) మన కష్ట నష్టాలలో దేవునిని నమ్మడం మీదనే ఆధారపడి ఉంటుంది. సామెతలు.3:5-8.

# స్మృతి చిహ్నాలు





# 5 కేవలం ప్రేమించు!

**భయం : ఒంటరితనం మరియు తిరస్కరిస్తారనే భయం.**

## ఐస్ బ్రేకర్

*బైబిల్ పాత్రలు*

వెకేషన్ బైబిల్ స్కూలుకు హాజరైన పిల్లలు బైబిలును గూర్చి అనేక కథలను విని ఉంటారు. బైబిలునుండి అనేక పాత్రలను సంజ్ఞల ద్వారా చెప్పే ఆటను ఆడడానికి ఒక మంచి ఆలోచన ఏమనగా పిల్లలలో ఒకరు ఒక పాత్రను సైగలతో చెబుతారు, మిగిలినవారందరూ ఆ ఆటను గూర్చి చెప్పాలి. ఒక క్రొత్త నటుడిని మీరు ఎన్నుకొనిన తరువాత సమయం అయిపోయేంతవరకు కొనసాగించండి.
పిల్లలు వస్తుండగా ప్రతి విద్యార్థి వెనక బైబిలు పాత్ర యొక్క పేరును వ్రాసిన కార్డును అంటించవచ్చు.
పిల్లలు తమ గుర్తింపును బయటకి చెప్పకుండ వారు కార్డులను చదవాలి. తమ వెనకాల కలిగియున్న పాత్ర పేరు చెప్పడానికి ప్రతి యొక్క విద్యార్థి "ఔనా కాదా" అని అడగాలి.

## వేదిక వెనుక

విన్యాసం యొక్క చివరి రోజున సింహాన్నితర్ఫీదునిచ్చే వ్యక్తి సింహాన్ని బయటకి తీసుకువస్తాడేమోనని జోకర్ ఎంతో అత్యాసక్తితో ఎదురు చూస్తూ ఉన్నాడు. సింహం ఎగిరి దూకడానికి సింహానికి తర్ఫీదునిచ్చే వ్యక్తి అగ్ని మంటలతో కూడిన వలయాన్ని పట్టుకున్నప్పుడు, విడియో ప్రొజెక్టర్ పైన అగ్ని మంటల చిత్రాన్ని వేస్తున్నారు. (మండుతున్నట్లుగా చేయడంతో) ప్రదర్శన ఇంకా అద్భుతంగా ఉంటుందని జోకర్ అనుకున్నాడు గానీ ప్రదర్శించే వ్యక్తిగా జోకర్ చూపించుకోవడానికి చాలా భయపడ్డాడు, ఎందుకంటే తనను తిరస్కరిస్తారేమోనన్న భయము తనలో ఉన్నది. అతనిని ప్రతిరోజు కలవాలని అతనికి ఆశ ఉన్నది గానీ ఒకవేళ తనను తిరస్కరిస్తే ఎలా? అనే భయం కూడా తనలో ఉంది. తనను తాను రక్షించుకోవడానికి "హాయ్" అని చెప్పకుండ ఉండడమే మంచిది కదా? చివరిగా, అలా చేయడానికి జోకర్ ధైర్యం తెచ్చుకుని, సింహానికి తర్ఫీదునిచ్చే వ్యక్తి దగ్గరికి వెళ్ళి, "హాయ్" అని చెబుతాడు. వారు వెంటనే మాట్లాడటం ప్రారంభించి, స్నేహితులుగా మారుతారు. వారు వేదిక వద్దనుండి మాట్లాడుకుంటూ వెళ్ళిపోతారు, పాత స్నేహితులవలె

మాట్లాడుకుంటూ ఉంటారు, మరియు ఇప్పుడు జోకర్ ప్రేక్షకుల వైపుకు తిరిగి చూస్తాడు, వారికి చేతి బొటనవేలును చూపిస్తూ (థమ్సప్) నవ్వుతాడు!

## ప్రదర్శన ప్రారంభం

**యేసు చనిపోయినవాడిని తిరిగి బ్రతికించుట!, లూకా.24:1-12, 36-42**

**భయం : ఒంటరితనం మరియు తిరస్కరిస్తారనే భయం.**

ప్రేమకు మన హృదయాలను తెరిచి ఉంచడం అన్నిటిలోకంటెను భయానక విషయం కాదా? మనలో ప్రతి ఒక్కరు ఒంటరితనమంటే మరియు తిరస్కారమంటే భయపడతారు. ఇతరులను ప్రేమించే, ఇతరులచేత ప్రేమించబడే సామాజిక బాధ్యత కలిగిన మనుష్యులనుగా దేవుడు మనల్ని సృష్టించియున్నాడు. సంబంధం మరియు ప్రేమ లేకుండా, మనం అభివృద్ధి పొందలేం. ప్రేమ లేకపోతే, మనం కేవలం జీవిస్తున్నామంతే, ఒక భోజనం తరువాత మరొక భోజనం చేయడానికి ప్రయత్నిస్తున్నామంతే. మనకందరికి ప్రజలు కావాలి, మాట్లాడుటకు స్నేహితులు కావాలి, ప్రేమించడానికి ఉత్తమ స్నేహితులు కావాలి, కొంతకాలానికి వివాహం చేసుకోవాలి మరియు కుటుంబమును కలిగియుండాలి. మన హృదయాలను ఇతరుల ఎదుట తెరిచి ఉంచాలంటే చాలా కష్టం, విశేషంగా మన హృదయాలు నొప్పించబడిన తరువాత తెరిచి ఉంచాలంటే చాలా కష్టం. మరల ఇంకొకమారు నన్ను తిరస్కరిస్తే ఎలా? వారు నన్ను తిరిగి ప్రేమించకపోతే ఎలా? ఇతరుల వద్దకు సాహసం చేసివెళ్లి, "కేవలం ప్రేమించగలనా?"

యేసు ఈ భూమి మీద జీవించుచున్నప్పుడు ఇటువంటి పరిస్థితినే ఎదుర్కొనియున్నాడు. ఆయనకు స్నేహితులు, ప్రియమైనవారు, కుటుంబం, మరియు పరిచయాలు కూడా ఉన్నాయి. ఆయన తన హృదయాన్ని ప్రజలకు తెరిచి చూపించాడు, మరియు వారు ఆయనను పదే పదే తిరస్కరించారు. ఆయన హృదయం చాలామార్లు నొచ్చుకున్నది. మనం చివరి పాఠంలో నేర్చుకున్నట్లుగా ఆయన అంతిమ బలిగా మారిపోయాడు, ఆయన మీ కొరకు నా కొరకు సిలువ మీద మరణించాడు. అయితే కథ అక్కడికే ముగిసినపోలేదు!

మూడవ రోజున ఉదయాన్నే స్త్రీలు యేసు సమాధి వద్దకు వెళ్ళిపోయారు. యేసు సిలువలో చనిపోయిన తరువాత, తన శిష్యులు మరియు కుటుంబం కలిసి ఆయనను గుహలాంటి సమాధిలో ఉంచారు, ఆ సమాధి ద్వారమునకు ఒక పెద్ద రాయిని దొర్లించారు. అయితే స్త్రీలు ఆ సమాధి వద్దకు వచ్చినప్పుడు, ఆ పెద్ద రాయి ప్రక్కకు నెట్టివేయబడుటను మరియు సమాధి ఖాళీగా ఉండుటను చూసారు! ఎవరైనా ఆయన శరీరమును తీసుకు వెళ్ళారేమోనని భయపడ్డారు. అయితే అక్కడ వారిని ఒక దూత వచ్చి కలిసింది, యేసు తిరిగి లేపబడియున్నాడని ఆ దూత ఆ స్త్రీలకు చెప్పింది. వారందరు తిరిగి కలుసుకున్నప్పుడు యేసు తన శిష్యులందరికి కనిపించాడు. వారందరూ ఆశ్చర్యపోయి, ఆయన సజీవుడుగా ఉండుట చూచి, ఎంతగానో సంతోషించారు! దీని ద్వారానే క్రైస్తవ్యం ఇతర మతాలకంటెను చాలా ప్రత్యేకమైనదని

తెలియవస్తుంది. మన నాయకుడైన యేసు క్రీస్తు సిలువలో మరణించి, సమాధి చేయబడి, మరణమునుండి తిరిగి లేచియున్నాడు! ఆయన తిరిగి తన శిష్యులకు కనుబరచుకొనిన తరువాత, ఆయన పరలోకమునకు ఆరోహణమైపోయాడు మరియు ఆయన ఇప్పటికి ఎల్లప్పటికి సజీవుడుగానే ఉన్నాడు. ఆయన నేటికి పరలోకములో సజీవుడుగా ఉన్నాడు, ఇప్పటికి మనలోని ప్రతియొక్కరిని ప్రేమించుచున్నాడు. మనం ఆయనను తిరస్కరించినప్పటికీ, ఆయన మనలను ప్రేమించుచున్నాడు. అవును నిజమే, మనలను ఎవరైనా తిరస్కరిస్తే ఎలా బాధపడుతామో, అలాగే మనం ఆయనను తిరస్కరించినందున ఆయన బాధపడుతాడు.


మన స్నేహితుడైన జోకరు కూడా ఇటువంటి భయాన్నే ఎదుర్కున్నాడు. సింహానికి తర్ఫీదునిచ్చే వ్యక్తితో ఈ వారమంతా స్నేహం చేయాలనుకున్నాడు. అయితే అతను తిరస్కరిస్తాడనే భయపడ్డాడు. అతను ఒక స్నేహితుడు కావాలనుకున్నాడు గానీ ఒక స్నేహితుడిని సంపాదించుకోవడానికి తన హృదయాన్నే పణంగా పెట్టవలసినవసరత ఉన్నది. తిరస్కరిస్తారనే భయాన్ని ప్రక్కకు పెట్టి ఈ రోజు ఉదయం ధైర్యవంతుడిగా ఉండి, సింహానికి తర్ఫీదునిచ్చే వ్యక్తితో మాట్లాడడం అద్భుతమైన విషయం కాదా? అయినప్పటికీ కొన్నిమార్లు మనం బాధపరచబడుతాం, కొన్నిమార్లు మనం పొందుకోవాలనే ప్రేమను పొందుకుంటాం! మీ ఒంటరితనాన్ని, తిరస్కరిస్తారనే భయాన్ని ప్రక్కకు పెట్టి, “కేవలం ప్రేమించడానికి” ఇష్టపడతారా?

## కంఠత వాక్యం

యోహాను15:13 " స్నేహితుల కోసం తన ప్రాణం పెట్టిన వాడి ప్రేమకన్నా గొప్ప ప్రేమ లేదు."

## మీ స్వంతంగా చేయండి

*మరక (1 యోహాను.1:9)*



*కావలసిన వస్తువులు :*

మార్కర్ (ఏ రంగైనా పరవాలేదు).

*ప్రదర్శన*

మనిషి యొక్క హృదయానికి గుర్తుగా శుభ్రమైన చేతిని చూపించండి. పాపానికి సూచనగా ఉండటానికి నల్ల రంగు మార్కర్ తీసుకొని ఆ చేతిపైన ఒక గీతను గీయండి. ఇప్పుడు హృదయానికి మరక పడింది. ఇప్పుడు మీ చేతిని మడవండి, మడిచిన ఈ చేయిని ప్రార్థించడానికి మూసే కన్నులుగా ఉంచండి. మీరు ఆ చేతిని తెరిచినప్పుడు, ఆ గీత ఒక సిలువలాగా మారిపోతుంది.

*సందేశం*

మీరు ఎటువంటి పాపము చేసిన, ఆ పాపమును ఒప్పుకొనినట్లయితే, యేసు మీ హృదయములోనికి ప్రవేశిస్తాడు, ఆయన మిమ్ములను క్షమిస్తాడు.

ఇది ఎలా జరుగుతుంది

అరచేతిలో ఒక గీతను గీసినప్పుడు, మొదటిసారి మడిచే సమయానికే ఆ గీతను ఓరగా గీయాలి, తద్వారా దానిని మూసే సమయానికి, ఆ మార్కర్ ఇంకు మరొక వైపు మచ్చలుగా పడి, సిలువ (x) ఆకారంగా మారుతుంది. ఇవ్వబడిన చిత్రాలను చూడండి.

## స్మృతి చిహ్నాలు

*గుహ ;*




కావాలిసిన వస్తువులు :

- గుహ నమూన
- కత్తెరలు
- రంగులు లేక క్రయాన్స్
- అతికించడానికి 1 హుక్

సూచనలు :

చిత్రాలకు రంగులు వేయండి.

రాయి మరియు గుహ చిత్రాల స్ట్రిప్పును కత్తిరించండి.

సహాయము తీసుకొని, చూపబడిన రెండు చిన్న రంధ్రాలలోనికి మూతను వేయండి, గుహ ద్వారా వద్దకు రాయిని జతపరచండి

చుక్కల చుక్కల గీతను ఆధారము చేసుకొని గుహను కత్తిరించండి.

గుహలో ముందుగా పెట్టిన గాట్ల మధ్యలోనికి చిత్రాలతో కూడిన స్ట్రిపప్పును చొప్పించి పెట్టండి.

ఫోటో కాపి కాగితం ఈ అంశపు చివరి భాగములో ఇవ్వబడియున్నది.

## ఇంటి వద్ద చేసే పని

*చిన్న చిత్ర మందిరం*

ఈ రోజు పిల్లలందరూ నేర్చుకొనినవాటిని జ్ఞాపకం చేసికొనుటకు తమ తల్లిదండ్రుల సహాయముతో ధాన్యపు డబ్బాలతో చేసిన చిన్న చిత్ర మందిరమును ఉపయోగించుకొనుమని పిల్లలకు చెప్పండి.

ఇలా చేయమని పిల్లలను ప్రోత్సహించండి, తద్వారా ఇంటివద్ద చేయడానికి ఒక చర్యగా ఉండిపోతుంది, సండే స్కూలులో వారమంతా ఏమి జరిగిందని జ్ఞాపకం చేసుకోవచ్చు.


ఇలా అభ్యాసము చేయడం ద్వారా అనుబంధాలు బలపరచబడుతాయి, తద్వారా పిల్లలు తమ్మును తాము వ్యక్తము చేసుకునే క్రమములో ఇంకా ఎక్కువ మెరుగుపరచుకోవడానికి వారికి అనుమతినిచ్చినట్లవుతుంది.

## విన్యాసాలు

*మొట్ట మొదట ఆలోచించు*

*కావలసిన వస్తువులు*

బంతులు లేక ప్లాస్టిక్ డబ్బాలులాంటివి 10 తేలికైన వస్తువులు



సూచనలు

పిల్లలను 5 నుండి 10 మంది ఉండే చిన్న చిన్న గుంపులుగా విభజించండి

ఒక నిలువు గీతను గీయండి, ఆ గీత మీద 10 వస్తువులను ఉంచండి (గుంపులలో ఉండే పిల్లలను ఆధారము చేసుకొని ఎన్ని ఉంచాలో అన్నింటిని ఉంచండి)


పెట్టిన వస్తువులకు వెనుదిరిగి ఒక అడుగు అటు వైపు, ఒక అడుగు ఇటు వైపు  రెండు గుంపులవారు కూర్చోవాలి.

ఉపాధ్యాయులు విభిన్న సూచనలు ఇవ్వాలి, ఉదాహరణకొరకు : తల, పిల్లలు తమ తలలను మోకాళ్లకు ఆనించాలి మరియు పిల్లలు తమ మోకాళ్లను పైకెత్తి కూర్చోవాలి, మొదలగు సూచనలను చెప్పవచ్చును. వేగంగా ఆలోచించండి అని ఉపాధ్యాయులు చెప్పినప్పుడు పిల్లలు వెంటనే వారి వెనకాల ఉన్నటువంటి వస్తువును తీసుకోవాలి


మూడు రౌండ్లలో ఏ గుంపువారు ఎక్కువ వస్తువులను తీసుకోగలుగుతారో వారే ఈ ఆటలో జయం పొందుతారు.


*పెద్ద పిల్లల కొరకు సూచనలను మరింత కఠినంగా చేయండి, ఉదాహరణకొరకు : లేచి నిలువబడండి, ఒక కాలి మీద ఎగరండి, చక్కాముక్కలు వేసి కూర్చోవడం, ఆ తరువాత వేగంగా ఆలోచించండని చెప్పండి!*


# విద్యార్థి పుస్తకాలు













జవాబు సరియైనట్లయితే, ఇక్కడున్న గురుతు చుట్టూ ఒక వృత్తాన్ని గీయండి.
జవాబు తప్పైనట్లయితే, ఇక్కడ గురుతును ఉపయోగించండి.

1. సాయంకాల వేళలో స్త్రీలు సమాధి వద్దకు వెళ్ళిరి.
2. సమాధి ద్వారమునకు వేసిన రాయి దొర్లించబడిందని వారు కనుగొన్నారు.
3. ప్రవేశించేలోపు, వారు ప్రభువైన యేసు యొక్క శరీరాన్ని కనుగొన్నారు.
4. ఏదేమైనా, పేతురు సమాధి వద్దకు పరుగెత్తాడు.
5. శిష్యులందరు ఒక దగ్గర కూడినప్పుడు, యేసు వారికి కనిపించాడు.

## ప్రశ్నలు మరియు జవాబులు

1.- ప్రేమకు గురుతుగా దేవునికి మీరు ఇచ్చిన గొప్ప కానుక ఏమిటి?

ప్రేమను కనుపరచడం అనేది కఠినమైన పరీక్షలలో ఒకటి, మరియు ప్రేమకు సజీవ స్వరూపమైన దేవునిని చూపించుటను గూర్చి ఎక్కువ ఉండాలి. వాస్తవానికి, మనల్ని మనం చూపించుకోకుండా, మనకొరకు ఆయనను కనుపరిచినప్పుడు, బహుశః పరలోకమందున్న మన తండ్రి ఎంతగానో సంతోషిస్తాడు. ఇది దేవుని వాక్యమును పంచుకొనుట ద్వారానైనా లేక సంఘములోనైనా దేవునిని సేవించుటకు ప్రేమ కలిగియుండాలనే మన పిలుపుకు లోబడుట ద్వారా సాధ్యమవుతుంది, లేక ఆయన పేరిట మనం చేసే ప్రతి కార్యము విషయములో ఆసక్తి కలిగియుండుట ద్వారా సాధ్యమవుతుంది. మనం దేవునిని ప్రేమిస్తున్నామని చూపించుటకు ఇవన్ని చాలా గొప్ప మార్గాలు. కీర్తన.27:4.

2.- ప్రేమకు గుర్తుగా ఒక వ్యక్తికి మీరు ఇచ్చిన గొప్ప బహుమానం ఏమిటి?


మనల్ని ప్రేమించేవారిని మనం ప్రేమించడం అనేది దేవుడు మనకు ఇచ్చిన ఒకానొక గొప్ప గుణం, అయితే మనలని ప్రేమించని వారిని ప్రేమించాలని ఆయన మననుండి కోరుకొనుచున్నాడు. అయితే అలా ప్రేమించడం చాలా కష్టం ఎందుకంటే కుటుంబ సభ్యులు గానీ లేక స్నేహితులు గానీ గాయపరిచినప్పుడు మనం క్షమించడానికి ఇష్టపడం. దేవుడు తన ప్రేమను మనకు ఎలా చూపించుచున్నాడో, మనం కూడా ఇతరులకు ప్రేమను చూపించవలసినవారమైయున్నాం. ఇది కష్టకరంగా ఉండవచ్చు గానీ మనం తప్పులు చేసిన సమయములో కూడా ఆయన మనల్ని ఎలా ప్రేమించాడో అలాగే మనం కూడా ఇతరులను ప్రేమించడానికి దేవుడు మనకు సహాయం చేస్తాడు. 1 కొరింతి.13:1-3.


3.- మీరు ప్రేమను చూపిస్తున్నప్పుడు ఎప్పుడైనా తిరస్కరించబడ్డారా? అప్పుడు మీ స్పందన ఏమిటి?

మనల్ని తిరస్కరించినవారిని, మన ప్రేమను కాదనుకున్నవారిని మనం ఎలా ప్రేమించగలం? మనం తిరస్కరించబడినప్పటికిని, మనం ప్రేమను చూపించగలం. మనం ఆ వ్యక్తిని క్షమించినట్లయితే, మనం మన హృదయాలను శుభ్రపరచుకుంటాం మరియు దేవుని సమాధానాన్ని కలిగియుంటాం. మనల్ని తిరస్కరించినవారు లేక అలా తిరస్కరించబడినప్పుడు మనల్ని చూసినవారు దేవుని ప్రేమకు సాటి లేదని గమనిస్తారు, మరియు ఆ ప్రేమను పొందుకోవడానికి తమ హృదయాలను తెరుస్తారు. 1 కొరింతి. 13:4-7, 13:13.

# స్మృతి చిహ్నాలు







# అదనపు ఆలోచనలు

మీరు కార్యకలాపాలు (లేక, చర్యలు) జరిగించే స్థలాన్ని అలంకరించడానికి మేము కొన్ని ఆలోచనలు ఇవ్వాలనుకున్నాం. కొన్నిమార్లు మనం అనుకొనిన కొన్నిటిని చేయలేం గనుక ఎల్లప్పుడూ మనవద్ద కొన్ని ఆలోచనలను అదనంగా ఉంచుకోవాలి.

మీరు మరియు ఇతరులు కార్యకలాపాలు (లేక, చేయవలసిన చర్యలు) పొందుకున్నప్పుడు, వాటిని ఫోటోలలో లేక విడియోలలో చూసినప్పుడు  మనం చాలా సంతోషిస్తాం. మీకు వీలైతే దయచేసి వాటిని "పిల్లలే ప్రముఖులు (Children Are Important)" అనే ఫేస్ బుక్ మీద పంచుకోండి (లేక, షేర్ చేయండి). అది మాకు ఎంతో ఆశీర్వాదకరంగా ఉంటుంది.

## పెద్ద జోకర్

నిస్సందేహంగా మగపిల్లలపైన, ఆడపిల్లలైనా వారు కార్యక్రమము జరిగే స్థలానికి వచ్చేసరికి, అనగా ఈ వేడుక కొరకు చేసిన అలంకరణ చేసిన స్థలానికి వచ్చేసరికే వారికి అత్యుత్సాహం కలుగుతుంది (లేక, వారికి ఒక విధంగా మంచిగనిపిస్తుంది). మీ వద్ద ఉన్నటువంటి వనరులను ఉపయోగించుకునేందుకు ప్రయత్నం చేయండి మరియు మీరు ఏదైనా వస్తువులను కొనినట్లయితే, వారిని వేరొక కార్యక్రమాలకు ఉపయోగించినట్లయితే, అది చాలా అద్భుతంగా ఉంటుంది.



మేము మీకు ఇచ్చే మొట్ట మొదటి సలహా ఏమనగా మొట్ట మొదటి రోజున ప్రతియొక్కరిని ఆహ్వానించుటకు ఒక పెద్ద జోకరును తయారు చేయండి. జోకరును రంగు రంగులుగా తయారు చేయుటనుబట్టి ఆనంద సంతోషాలు విరజిమ్మే స్థలంగా తయారు చేసుకొనండి. క్రీప్ కాగితమైనా లేక మామూలు కాగితాన్నైనా ఉపయోగించి, జోకరు రంగు రంగుల లాగును (లేక, ప్యాంటును) తొడుక్కున్నాడని చూపించే విధంగా తయారు చేయండి. బట్టతోనైనా చాలా సులభంగా చేసుకోవచ్చు. బొమ్మలో చూపించినట్లుగా రెండు చేతులను జోడించునట్లుగా, మధ్యలో తలను పెట్టడానికి ఒక కర్రను తీసుకొనండి; ఒక అట్ట ముక్కను (కార్డ్ బోర్డును) తీసుకొని జోకరు బూట్లను, చేతులకు గ్లొసులను, ముఖమును కత్తిరించండి.

ఈ జోకరు బొమ్మను తరగతి గది ప్రవేశ ద్వారమున వచ్చి వెళ్లినప్పు చూడటానికి పెడితే బాగుంటుంది, లేక దానిని వేదిక వెనకాల అందరికి కనిపించే విధంగా పెడితే బాగుంటుంది, తద్వారా అది దారి మధ్యలో ఉండదు. మీరు ఒకవేళ దానిని గదికి మధ్యన పెట్టినట్లయితే, అది దారి మధ్యలో ఉన్నట్లుగా ఉంటుంది.

## పైకప్పు నుండి బట్ట

ఈ విధంగా అలంకరించుటనుబట్టి గది వాతావరణం అంతా మారిపోతుంది, అద్భుతంగా కనిపిస్తుంది. విన్యాసపు (సర్కస్) గుడిసెలాగ (టెంట్) కనిపించుటకు పైకప్పు నుండి రకరకాల రంగుల బట్టలను దిగవేయండి.



## బ్యానర్లు

కార్యక్రమము మరింత మెరుగ్గా కనిపించుట కొరకు ఆట స్థలములో రకరకాల జెండాలను ఉంచండి. వాటిని తయారు చేయడానికి, రంగు రంగుల కాగితాలను తీసుకొని, త్రికోణ ఆకృతిలో కత్తిరించి, వాటిని ఒక దారం మీద అతికించండి. ఈ విధంగా చేయడం ద్వారా ఖాళీగా ఉన్న స్థలాన్ని రంగు రంగుల కాగితాల ఆకృతులతో నింపివేయవచ్చు. ఇక్కడ రంగు రంగుల కాగితాలను బూరలు, టోపీలు, బంతులు, మొదలగు ఆకృతులలో కత్తిరించవచ్చును.



## ఫోటో బూత్ (లేక, ఫోటో స్టూడియో)

పిల్లలు తమ స్నేహితులతోను, ఉపాధ్యాయులతోను, తమ తల్లిదండ్రులతోనూ కలిసి ఫోటోలు లేక సెల్ఫీలు దిగడానికి అలంకరించిన ఒక మంచి ఫ్రేమును తయారు చేసుకోవడం ఎప్పటికైనా మంచిదే.

మీరు రెండు ఫ్రేములు తయారు చేసినట్లయితే, ఎటువంటి ఇబ్బంది లేకుండా అందరు సంతోషంగా ఫోటోలు తీసుకోవడానికి చాలా బాగుంటుంది. ఒకటేమో అబ్బాయిలకు, మరొకటి అమ్మాయిలకు చేయండి. ఈ రెండు ఫ్రేములను కాస్త విభిన్నంగా చేసుకుంటే వారు మరింత ఎక్కువగా ఆనందిస్తారు.



మీ కార్యక్రమానికి కావలసిన విభిన్నమైన అవసరతలకొరకు అనేకమైన శిబిరాలను చేసుకుంటే చాలా బాగుంటుంది, ఒక శిబిరములో ఫోటోల కొరకు ఫ్రేమును పెట్టి ఉంచితే సరిపోతుంది.




## టోపీలు మరియు టైలు

పలువిధములైన రంగుల కాగితాలతో టోపీలను మరియు టైలను చేసి, వాటిని గోడలకు అలంకరించండి. టోపీలను అర్ధానికి కత్తిరించి, వాటిని గోడలకు వ్రేలాడదీయవచ్చు.

కార్యక్రమము జరిగే స్థలానికి ప్రత్యేకమైన అందాన్ని 3డి రూపములో ఉన్నటువంటి టోపీలు తెచ్చిపెడతాయి. చిన్న చిన్న పిల్లలకు అందనంత ఎత్తులో వాటిని అతికించండి.

పిల్లలను ఆహ్వానించడం మంచిదే గానీ గది గోడలను అలంకరించుకోవాలి. మీరు గోడలకు అతికించినవాటిటే వారు ఇష్టపడవచ్చు, కాబట్టి వాటిని ఎక్కువగా చేసి, ఇంటికి ఇచ్చి పంపించండి.

## నవ్వు



కార్యక్రమము యొక్క మొట్ట మొదటి రోజున పిల్లలకు మరియు వారి పెద్దలకు ఒక చక్కటి నవ్వుకంటే మీరు ఇంకేమి ఇవ్వగలరు....

ఒక అట్ట ముక్క తీసుకొని, జోకరు యొక్క నవ్వు ముఖాన్ని గీయండి. నల్ల మార్కర్ తీసుకొని, చక్కగా కనిపించే విధంగా గీయండి.

ఈ ముఖాన్ని నిలువబెట్టడానికి మీరు కర్రను, ప్లాస్టిక్కును, లేక ఇనుముతో చేసిన వస్తువును ఉపయోగించండి; లేక మీవద్ద ఉన్నవాటితో ఆ నవ్వు ముఖాన్ని అతికించండి.

అందరిని ఆహ్వానించేటప్పుడు “ఎ పార్టి” అనే పాటను వేసినప్పుడు ఈ నవ్వు ముఖాన్ని ఉపయోగించండి.


కొన్ని బహుమానములకొరకు, పిల్లలందరికివ్వడానికి చిన్న చిన్న నవ్వు ముఖాల్ని తయారు చేసి ఉంచుకోండి.



## ఇప్పుడు మీరు దీనిని చేయండి

*అన్ని నామములకంటే పై నామము*

*ఫిలిప్పి.2:9-11.*




*కావలసినవి :*

నల్లటి సంచి, కాగితము, బల్ల మరియు మార్కర్

*ప్రదర్శన*

ఈ హస్తకళతో మీరు కాగితాన్ని మరియు స్పర్శ భావాన్ని ఉపయోగించుకొని, అన్ని నామములకంటే పైనామము అని మీరు తెలియజేయవచ్చును.

*సందేశం*


అన్ని నామములకంటే పైనామము కలదు : లోకమంతటికొరకు తన ప్రాణాన్ని ఇచ్చిన యేసు క్రీస్తు.

*ప్రత్యక్షత*

ప్రతియొక్కరి ముందు ఖాళీ కాగితాన్ని చూపించండి. చేతితో కాగితాన్ని 9 ముక్కలుగా చేయండి. ప్రపంచములో మిమ్ములను ప్రభావితం చేసినవారి పేర్లను చెప్పమని గుంపును అడగండి, వారు మత నాయకులను కూడా చెప్పవచ్చు. చనిపోయినవారి పేర్లను కూడా వారు చెప్పవచ్చు. వారి పేర్లను కాగితపు ముక్కలపైన వ్రాయండి. యేసు క్రీస్తు పేరును కూడా మధ్య భాగములో పెట్టనివ్వండి. ఒక బల్ల మీద ఆ కాగితపు ముక్కలన్నీ పై ఎగురవేసి, అవి క్రింద పడిన తరువాత వాటిని ఒక సంచిలోనికి వేయమని అక్కడున్న సహాయకునికి చెప్పండి. ఆ సహాయకుడు వాటిని ఎత్తి పెడుతున్నప్పుడు మీరు అతనిని చూడకుండా మీరు వెనుదిరిగి ఉండండి. ఇప్పుడు అందరివైపుకు తిరిగి చూసి, సంచినుండి నేను అన్ని నామములకంటే పై నామమును పొందుకున్నానని ప్రేక్షకులకు చెప్పండి. చాలా సులభంగా కనుగొనే విధంగా యేసు ప్రభువు పేరున్న కాగితపు ముక్కకు నాలుగు వైపుల చింపి ఉంచండి. మీరు సరిగ్గా చినిగిపోయినదానిని తీసినప్పుడు, అందరు ఆశ్చర్యపోతారు.

## సహాయం!

సమతుల్యం చేయడానికి చిన్న జోకరు 5 జగ్లార్ క్లబ్బులను కదలించవలసిన అవసరత ఉన్నది.





ఎక్కువ కదిలించిన దానికి వృత్తాకారము చుట్టండి, ఆ తరువాత మీ జవాబును గీయండి.

## చిన్ని ప్రదర్శకులు


ప్రతియొక్క విద్యార్థిలో జ్ఞాన సంబంధమైన అభివృద్ధిలో అర్థం చేసుకోవడం మరియు గ్రహించడం రెండు ప్రాథమిక విషయాలు. ఇది మోటార్ మరియు సెన్సరి నైపుణ్యాలతో పరిపూర్ణం చేయబడియుంటుంది. ఇలా చేయడం ద్వారా అదే సమయములో పిల్లలు నేర్చుకుంటారు మరియు ఎక్కువ వినోదాన్ని కలిగియుంటారు. ఈ విభాగములో పిల్లలు తమ గ్రహింపు మరియు అర్థం చేసుకునే నైపుణ్యతల మీద ఆధారం చేసుకొని పిల్లలు పని చేస్తారు. బృందమంతా కలిసి పని చెయడం యొక్క విలువను చూపించుటకు ఇది ఒక మంచి అవకాశం. ఇందులో వినోదాన్ని ఎక్కువ పొందడం గమనార్హం.
ఈ కార్యకలాపములో 5 పిల్లలున్న గుంపులను తయారు చేయాలి. వారు ఏమి చేయాలో చెప్పే ఉపాధ్యాయాలపైన ఎక్కువ శ్రద్ధను పెట్టాలి.


ఉపాధ్యాయులు ఒక అక్షరాన్నిగాని లేక ఒక సంఖ్యనుగానీ ఎన్నుకుంటారు, ఆ అక్షరమును లేక సంఖ్యను పిల్లలు తమ గుంపుతో చేసి చూపించాలి. ఉదాహారణకొరకు, ఉపాధ్యాయులు "అక్షరం జె" అని చెప్పినప్పుడు, పిల్లలందరూ తమ గుంపువారితో కలిసి జె అక్షరాన్ని చేసి, చూపించాలి.





పిల్లలు కొన్ని అక్షరాలను అతి సులభంగా చేసి చూపించినప్పుడు, ఆ తరువాత వారు అమ్మ లేక నాన్న అనే పదాలను రూపించడానికి ప్రయత్నం చేయవచ్చు. అయితే ఇలా పదాలను రూపించాలంటే ఒక్కొక్క గుంపులో 10 మందికంటే ఎక్కువ మంది పిల్లలు అవసరముంటుంది. ఇలా చేయడం ద్వారా ప్రతియొక్కరు పాల్గొనే అవకాశం ఉంటుంది. సంఖ్యలయితే, రెండు సంఖ్యలు ఉండే సంఖ్యలను, అనగా 10 లాంటి సంఖ్యలను చేసి చూపించమనండి. ఇలా చేస్తే పిల్లలు ఎక్కువ వినోదాన్ని పొందుతారు మరియు అదే సమయములో వారు గ్రహించడం, అర్థం చేసుకోవడం మరియు ఒక బృందంగా పని చేసే నైపుణ్యతలను సంపాదించుకుంటారు.





# కృతజ్ఞతలు


ఎప్పటివలెనె, సంపూర్ణము చేయబడిన ఈ సాధనముల వెనుక సంపాదకులనుండి, సృజనాత్మక బృందమునుండి, సలహాలనిచ్చేవారినుండి గొప్ప కృషి దాగియున్నది, మరియు మన వ్యవస్థాపకుల నుండి అపరిమితమైన మద్దతు ఉన్నది. ఈ కార్యక్రమాన్ని రూపు దిద్దడానికి సహాయపడిన లేక మద్దతు చూపిన స్నేహితులకు మరియు విశ్వాసమునందున్న సహోదరులకందరికి మా హృదయ పూర్వక వందనాలు చెప్పడానికి ఈ పేజిని అంకితం చేయుచున్నాం. 1 పేతురు.4:10 (ఎస్ ఎల్ టి).

ఈ కార్యక్రమానికి సమయాన్ని, ప్రయాసను మరియు ధనాన్ని వెచ్చించిన మిమ్ములను దేవుడు గొప్పగా దీవించి ఆశీర్వదించునుగాక.

అందరికి వందనాలు,

ఫ్లోర్ బోల్డో

Founders, Dwight and Kristina Krauss

Creative Team Lead, Flor Boldo

Creative Team: Jennifer Sánchez, Areli Salinas, Ramón Martínez, Marlon Hernández, Julio Sánchez, Mike and Vickie Kangas

Designs: Marlon José Hernández

Design consultants: Julio Sánchez and Suki Kangas

Fan page Administrators: Ramón Martínez and Verónica Toj

Consultants:

Abner Chávez Molina
Music and lyrics
Song ID from the album I.D.
Instagram: tioabner

Elmer Estrada
elmeres02@gmail.com
Song arrangement: El Circo de la Vida
facebook/ElmerMomentos

Josué y Esther Hernández Hidalgo
- Jozhoo & Tsshe -
Songs "Encuentro con Dios" and "Tienes mi Control"
Instagram: jozhooytsshe

Linda Romero
Illustrations:
Lindy & Friends in collaboration with NosrettepArt
www.lindyandfriends.com

Paris Peña Sáchez
Author of "Una Fiesta"

Susy Danielle
Singer of "El Circo de la Vida"
facebook/Susy Danielle

Vector and image art:
www.freepik.com